# దిక్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సోమవారం, ఫిబ్రవరి 17, 2025 | సంపుటి - 20 | సంచిక 140 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## జాతీయ అవార్డు కోసం.. దాన్ని దాచిపెట్టా: సాయిపల్లవి

సాయిపల్లవి.. ఈ పేరుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దక్షిణ భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె అందం, హుందాతనంకి అభిమానులు ఫిదా అయిపోతుంటారు. గ్లామరస్ రోల్స్‌కి దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు సాయిపల్లవి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. అదేంటో కాదు.. ఆమె జాతీయ అవార్డు అందుకోవాలని ఆశపడుతున్నారట. అందుకోసం ఓ వస్తువును కూడా దాచి పెట్టిందట ఈ సుందరి. సాయిపల్లవి నటించిన 'గార్గి' చిత్రానికి జాతీయ అవార్డు వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, చివరకు నిరాశే ఎదురైంది.

మిగతా 2లో




2

## ఐపిఎల్-2025 షెడ్యూల్ విడుదల

### మార్చి 22వ తేదీన కోల్‌కత్తా వేదికగా తొలి మ్యాచ్

క్రికెట్ అభిమానులకు ఇండియాన్ ప్రీమియర్ లీగ్ అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపిఎల్ సీజన్ మొదలవుతుంది అంటే చాలు.. మ్యాచ్ వచ్చే సమయానికి టివిలకు అతుక్కుపోతారు. ప్రాణ మిత్రులైనా సరే.. తమ అభిమాన జట్లను సపోర్ట్ చేసే విషయం మాత్రం పోట్లాడుకుంటారు. అలాంటి అభిమానులందరి బీసీసీఐ గుడ్‌న్యూస్ అందించింది.

## నటి కృష్ణవేణి కన్నుమూత



2

హైదరాబాద్: నటిమణి, నిర్మాత కృష్ణవేణి(102) కన్నుమూశారు. ఆదివారం ఉదయం ఫిల్మ్ నగర్ లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గత కొంత కాలంగా ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. 'మనదేశం' సినిమాతో ఎన్‌టిఆర్‌ను ఆమె సినిమా రంగానికి పరిచయం చేశారు.

## బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే

# నిధులు వృథా

### బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్



**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు.**

హైదరాబాద్ :

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులమేంటీ..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఒకేతాను ముక్కలని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) వరంగల్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గుడ్డెద్దు చేనులో పడినట్లుగా కాంగ్రెస్ పాలన ఉందని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. కులగణనకు బీజేపీ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లపై మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులసంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. అప్పుడు తమ నిర్ణయం చెబుతామని కిషన్‌రెడ్డి అన్నారు. క్వాలిటీ లేదు.. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదని చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి లేని విషయాలను కల్పించుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు. వారానికి ఒకసారి ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల దగ్గర హాజరు వేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

మిగతా 2లో



## కాంగ్రెస్ చోద్యం చూస్తుంది తప్ప.. ఏపీని అడ్డుకోవట్లేదు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఏపీ ప్రభుత్వం యథేచ్ఛగా కృష్ణా జలాలను తరలిస్తుంటే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కృష్ణా జలాల నుంచి ఏపీ ఇప్పటికే 646టీఎంసీలు వినియోగించుకుందని తెలిపారు. సాగర్ కుడి కాలువ ద్వారా గత మూడునెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో జలాలలను తరలిస్తుందని పేర్కొన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ సర్కార్ నిలువరించడం లేదని విమర్శించారు. నది జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకు పోతున్నా బోర్డుకు చలనం లేదని.. రేవంత్ సర్కార్ నోరెత్తడం లేదని కేటీఆర్ విమర్శించారు. కృష్ణా, గోదావరి నదుల్లో బొట్టును బొట్టును కాపాడుతూ

2లో

**మోడీ, ట్రంప్ సమావేశమైన కొన్ని రోజుల్లోనే ఈ పరిణామం**

**భారత్‌కు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల సాయం నిలిపివేత**

**మస్క్ సారథ్యంలోని డోజ్ ప్రకటన**

# భారత్‌కు అమెరికా భారీ షాక్




వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లాదేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో ఓటరు శాతం పెంపుదలకు ఇప్పటి వరకు అందజేస్తున్న 21 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని 'ప్రభుత్వ సామర్థ విభాగం' (డిఒజిఇ డోజ్) తాజాగా ఈ ప్రకటన చేసింది. ట్రంప్ క్రితం నెల డోజ్‌కు సారథిగా మస్క్‌ను ఎంపిక చేశారు. పాలన మెరుగుదల, వృథా ఖర్చుల కట్టడి బాధ్యత చేపట్టిన డోజ్ శనివారం 'ఎక్స్' పోస్ట్‌లో ఈ కోతలు ప్రకటించింది. అదే విధంగా బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్షంతో అమెరికా కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా డోజ్ నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే డోజ్ ఈ నిర్ణయం తీసుకున్నది. భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో అమెరికా ఇప్పటి వరకు ఈ గ్రాంట్ అందజేస్తోంది.

2లో

# మూడేళ్లలో 30వేల మందికి ఉద్యోగాలు

### తెలంగాణ యువత కోసం మంత్రి శ్రీధర్ బాబు చొరవ

### 'బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్' పేరిట ప్రత్యేక కోర్సు

### ఏటా10వేల మంది బీటెక్, డిగ్రీ పట్టభద్రులకు శిక్షణ

### హైదరాబాద్‌లో అర్హత పరీక్షకు హాజరైన విద్యార్థులు




హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా బీటెక్ పట్టభద్రులకు ప్రారంభించిన 'బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్' కోర్సుకు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన అర్హత పరీక్షకు విద్యార్థులు హజరయ్యారు. వీరిలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ ఏడాది జూలై వరకు బ్యాంకింగ్ ఆప్రేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబ్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో శిక్షణ ఇస్తారు.

మిగతా 2లో



## భారత్‌ను ఓడించడం కంటే అదే ముఖ్యం

### పాక్ వైస్ కెప్టెన్ అఘా సల్మాన్ ఆసక్తికర వ్యాఖ్యలు

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మరో మూడు రోజులలో ప్రారంభం కానుంది. ఈ ఏడాది టైటిల్‌ను సొంతం చేసుకునేందుకు ఎనిమిది జట్లు పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఇతర మ్యాచ్‌లతో పోలిస్తే భారత, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే దాని క్రేజ్ వేరే లెవెల్‌లో ఉంటుంది.

మిగతాది 2లో

## కేసీఆర్ పాలనలోనే ఆర్థిక

# వ్యవస్థ కొల్లగొట్టారు



సిద్ధిపేట జిల్లా: పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోదీ కి ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రతిపక్షాల తీరు పార్లమెంటులో విచిత్రంగా ఉందని ప్రజానీకం అంతా ఒకటే భావనతో అన్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని ఈటల రాజేందర్ అన్నారు.

2లో

# జాతీయ అవార్డు కోసం.. దాన్ని దాచిపెట్టా: సాయిపల్లవి

ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఏం చెప్పిందంటే.. తనకి 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వాళ్ల మామ్మ ఓ చీర ఇచ్చిందని.. అది తన పెళ్లిలో కట్టుకోమని చెప్పినట్లు సాయిపల్లవి పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత మూడు సంవత్సరాలకే తాను ఇండస్ట్రీకి వచ్చానని.. వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంటానని నమ్మకం ఉండేదని.. అప్పట్లో జాతీయ అవార్డు ఎంతో గొప్ప కాబట్టి అదే తనని వరిస్తుందని భావించినట్లు తెలిపారు. ఆ అవార్డు అందుకున్న రోజు తాను ఆ చీర కట్టుకుందామని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

# ఐపిఎల్-2025 షెడ్యూల్ విడుదల

ఐపిఎల్-2025 షెడ్యూల్‌ని ఆదివారం విడదల చేసింది. ఈ ఏడాది ఐపిఎల్ మొత్తం 65 రోజుల పాటు జరుగనుంది. 13 వేదికల్లో మొత్తం 74 మ్యాచ్‌లు ఆడనున్నారు. మార్చి 22వ తేదీన కోల్‌కత్తా వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో ఆర్సిబి కెకెఆర్ తలపడనున్నాయి. ఇక మార్చి 23వ తేదీన ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరుగనుంది. అదే రోజున ముంబై వేదికగా ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్‌కింగ్స్ తలపడనున్నాయి. కాగా, ఈ టోర్నీ ప్లేఆఫ్‌లు హైదరాబాద్ మరియు కోల్‌కతా వేదికగా జరుగుతాయి. మే 20న మొదటి క్వాలిఫయర్, 21న ఎలిమినేటర్, 23న రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగగా.. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరుగనుంది.

# భారత్‌ను ఓడించడం కంటే అదే ముఖ్యం

దుబాయ్ వేదికగా ఈ నెల 23న జరిగే మ్యాచ్ కోసం ఇరు దేశాలలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నేపథ్యంలో పాకిస్తాన్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ అఘా సల్మాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ టోర్నమెంట్‌లో భారత్‌ను ఓడించడం కంటే.. టోర్నమెంట్ విజేతగా నిలవడమే తమకు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. "ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఎంతో సంతోషంగా ఉంది. ఈ టోర్నమెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న. ఈ టోర్నమెంట్‌లో గెలిచి లాహెూర్‌లో కప్ అందుకోవాలనేదే మా లక్ష్యం మా జట్టుకు ఆ సత్తా ఉంది. ఇక భారత్‌తో మ్యాచ్ అంటే అది ప్రత్యేకమైనదే. అభిమానులకు అది చాలా పెద్ద పోరు. కానీ, ఓ క్రికెటర్‌గా అది నాకు ఇతర మ్యాచ్‌లాందే. మాకు భారత్‌తో గెలవడం కంటే.. టైటిల్ గెలవడమే ముఖ్యం" అని అన్నారు.

# కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోతుంటే.. ఏం చేస్తున్నారు..

## సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

తెలంగాణ నీటి ప్రయోజనాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గండి కొడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుండటం దుర్మార్గమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాలను ఏపీ అడ్డూ అదుపూ లేకుండా తరలించుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. ఈ వాటర్ ఇయర్ లోనే 646 టీఎంసీలు తరలిస్తే ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ కు పట్టవా అని నిలదీశారు. సాగర్ ఆనకట్ట కేంద్ర బలగాల ఆధీనంలో ఉందని.. వారి పర్యవేక్షణలో మాత్రమే నీటిని విడుదల చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఏపీ మాత్రం ఇష్టారాజ్యంగా నీటిని తరలిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ తాగునీటి అవసరాలకు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిలువ ఉంచాల్సిన కోటాను ఏపీ తీసుకెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో మిగులు నిల్వలు లేకున్నా పోతిరెడ్డిపాడు, సాగర్ కుడి కాల్వ ద్వారా ఇప్పటికే ఏపీ నీటిని తరలిస్తూ మొండిగా వ్యవహరిస్తుందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రతి సంవత్సరం ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి నీటి వినియోగానికి కేఆర్ఎంబీ పరిధిలోని త్రిమెన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఈ ఏడాది ఇంతవరకు త్రిమెన్ కమిటీ మీటింగ్ పెట్టలేదని.. అంటే బోర్డు వ్యవహారం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. బోర్డు పై ఒత్తిడి చేయడంలో, నీటి తరలింపు చేయకుండా ఏపీని నిలువరించడంలో తద్వారా తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ సర్కారు ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఏపీ దూకుడు, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వల్ల ఇప్పటికే నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు ఖాళీ అయిన పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. మరోవైపు వేసవి పూర్తిగా మొదలు కాలేదు తెలంగాణ రైతులు నీళ్ళ కోసం రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఏపీ నీటి తరలింపును ఇప్పటికైనా అడ్డుకోకపోతే సాగర్ ఆయకట్టుకు ప్రమాదం ఏర్పడనుందని తెలిపారు. సాగర్ లో నీటిమట్టం పడిపోతే హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య సైతం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాలని, ఈమేరకు కృష్ణ బోర్డుపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.



# బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిధులు వృథా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఇష్టం వచ్చినట్లుగా రేవంత్‌రెడ్డి మాట్లాడితే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ దృష్టి మరల్చినంత మాత్రాన ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు మరచిపోరని కిషన్‌రెడ్డి చెప్పారు. రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని.. అందుకే కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పదేళ్లు పట్టింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వ్యతిరేకత మూటగట్టుకుందని చెప్పుకొచ్చారు. నాడు ప్రతిపక్షమే ఉండకూడదని కేసీఆర్ భావించారని అన్నారు. ఏకంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ మూలాన్నే దెబ్బతీశారని కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మూడేళ్లలో 30వేల మందికి ఉద్యోగాలు


పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి, తెలంగాణను నైపుణ్యం కలిగిన మానవ వనరులకు చిరునామాగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను తెలంగాణ యువతకు అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ లో జీసీసీలను ప్రారంభించేందుకు దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ముఖ్యంగా బీఎఫ్ఎస్ఐ రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతోంది. వీటిల్లో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇప్పించాలని మంత్రి శ్రీధర్ బాబు సంకల్పించారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో అనుభవమున్న దేశీయ, యూఎస్ఏ, సింగపూర్ నిపుణులు, జీసీసీల నిర్వాహకులను సంప్రదించారు. వారి సూచనలు సలహాలతో 'బీఎఫ్ఎస్ఐ -స్కిల్లింగ్' పేరిట ప్రత్యేక కోర్సును స్కిల్ యూనివర్సిటీలో అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ఏటా 10వేల మందికి శిక్షణ ఇస్తారు. వీరిలో 5వేల మంది ఇంజినీరింగ్, మరో 5వేల మంది డిగ్రీ పట్టభద్రులుంటారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో ఉద్యోగాలు ఇస్తారు. అంటే రానున్న మూడేళ్లలో 30వేల మంది తెలంగాణ యువతకు ఈ కోర్సు ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గతేడాది సెప్టెంబర్ లో మొదటి బ్యాచ్ ప్రారంభమయ్యింది. దీని నిర్వహణకయ్యే ఖర్చును ఎక్విప్ , బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం భరిస్తుంది. విద్యార్థులు స్వల్ప అడ్మిషన్ ఫీజు చెల్లిస్తే చాలు. సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాల కోసం అభ్యర్థుల నుంచి ఒక్కసారి రూ.5వేలు వసూలు చేస్తారు. ఇప్పటికే రెండు బ్యాచ్ లను విజయవంతంగా పూర్తి చేసినట్లు కోర్సు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం మూడో బ్యాచ్ కోసం అర్హత పరీక్షలను నిర్వహించారు. ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్ను తరచూ సంప్రదించాలని కోరారు.

# కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు

ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసామన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు. కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారని, కాంగ్రెస్ పార్టీని కానీ కేసీఆర్‌ను కానీ ప్రజలు నమ్మే విధంగా లేరని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందే కేసీఆర్ అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిలదీయడం ఎంటన్నారు. కాళేశ్వరంపై అధికారులను ప్రశ్నిస్తే కేసీఆర్ చెప్పినట్లే చేసామని చెబుతున్నారు. కేంద్రంలో 70 మందికి పైగా మంత్రులు ఉంటే.. అందులో 30 మందికి పైగా బీసీలే ఉన్నారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# అదానీపై అమెరికా దర్యాప్తు లేనట్టే!

అదానీ గ్రూపు కంపెనీ గ్రీన్ ఎనర్జీలో అక్రమంగా 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని గత ఏడాది నవంబరులో వచ్చిన ఆరోపణలు తీవ్ర సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల అధికారులకు అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ. 2100 కోట్లు లంచాలుగా ఇచ్చిందని ఈ అక్రమాలను గత ఏడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించింది. న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఈమేరకు అభియోగాలు మోపడంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, మరో ఏడుగురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘన జరిగినట్టు అమెరికా ఏజెన్సీలు ప్రకటించాయి. ఈ ఆరోపణలు రుజువైతే అదానీ గ్రూపులోని సంబంధిత నిందితులు శిక్షను అనుభవించాల్సి ఉంటుం ది. కానీ డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సి ఉందో ఆ చట్టం అమలునే డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. దీని వెనుక ట్రంప్‌తో మోడీకి ఉన్న మైత్రి కారణం కావచ్చని ఆరోపణలు కూడా వస్తున్నాయి. సరిగ్గా ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు బయలుదేరే ముందే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. ట్రంప్‌తో భేటీ సందర్భంగా అదానీ వ్యవహారం ప్రస్తావనకు వచ్చిందా? అన్న ప్రశ్నకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి వ్యక్తిగత స్థాయి అంశాలు చర్చించబోరని కూడా సమాధానం ఇచ్చారు. 'భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం, వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మా వాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు' అని అదానీ వ్యవహారంపై ఎటూ తేల్చకుండా తెలివిగా దాట వేశారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ప్రధాని తన స్నేహితుడిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మిత్రుడి జేబు నింపడం మోడీకి జాతి నిర్మాణం అవుతుంది. అప్పుడు లంచాలు ఇవ్వడం, జాతి సంపదను దోచుకోవడం, వ్యక్తిగత అంశాలుగా మారిపోతాయి' అని రాహుల్ ఎద్దేవా చేయడం ఈ సందర్భంగా గమనార్హం. మరోవైపు అదానీ స్కామ్ జో బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు బయటపడింది కాబట్టి, జో బైడెన్ పాలనంటే ఎప్పుడూ అగ్గిమీద గుగ్గిలం అయ్యే ట్రంప్ ఈ వ్యవహారాన్ని పక్కనపెట్టే అవకాశం ఉంది. మరోవైపు అదానీపై జో బైడెన్ కార్యవర్గ వైఖరిని తప్పుపడుతూ ఆరుగురు చట్టసభ్యులు అటార్నీ జనరల్ పామ్‌బోండీకి లేఖలు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఇవన్నీ గమనిస్తుంటే అదానీ గ్రూపు ఒక విధంగా దోషత్వం నుంచి పునీతులైనట్టు కనిపిస్తోంది. ఇక చట్టాల సంగతి ఎలా ఉన్నా పాలకుడు మనవాడైతే ఆ చట్టాలు చట్టుబండలుగా మారతాయనడానికి అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ. దీనికి సాక్షంగా అమెరికాలో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సిపిఎ 1977) అమలును నిలిపివేయడం చెప్పుకోదగిన అంశం. ఇక భారత ప్రభుత్వం కూడా అదానీపై వల్లమాలిన అవ్యాజ ప్రేమను ఒలకబోస్తోంది. అదానీకి చెందిన సౌరవిద్యుత్ ప్రాజెక్టుకోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే మార్చి వేసింది. భారతపాకిస్థాన్ సరిహద్దుకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న గుజరాత్‌లోని ఖావ్‌డాలో అదానీ సౌరవిద్యుత్ ఉత్పత్తి ప్లాంటునే 2020 లో ప్రధాని మోడీ ఆవిష్కరించడం మరో విశేషం. రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించరాదు. కానీ అదానీ ప్రాజెక్టు విషయంలో ఈ నిబంధనలన్నీ అటకెక్కిపోయాయి. అదానీపై గతంలో కూడా స్టాక్ మార్కెట్‌ను మోసం చేసి, విదేశాల్లో నెలకొల్పిన డొల్లకంపెనీల ద్వారా తన డబ్బుతో తన షేర్లే కొని వాటి విలువను కృత్రిమంగా పెంచారని, ఆ విధంగా కుబేరుడయ్యారని అదానీ వ్యవహారంపై హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. ఈ నివేదిక వెలువడిన వెంటనే అదానీ గ్రూపు షేర్ల విలువ రూ. 19.2 లక్షల కోట్ల నుంచి రూ. 6.8 లక్షల కోట్లకు పడిపోయింది. ఆమేరకు మదుపర్లు భారీగా నష్టపోయినా మార్కెట్ పర్యవేక్షక సంస్థ సెబి అదానీ గ్రూపు ఎలాంటి తప్పు చేయలేదని కితాబిచ్చింది. దీంతో సెబి నిర్ధారణను సుప్రీం కోర్టు ధ్రువపర్చడంతో అదానీ నిర్దోషిగా బయటపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీతో అదానీకి చాలా సన్నిహితం కొనసాగుతుండడం అదానీ వ్యవహారాలకు శ్రీరామరక్ష అన్న ఆరోపణలు బలంగా ఉంటున్నాయి. నరేంద్ర మోడీ మొట్టమొదటిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత అదానీ విమానంలోనే తిరిగి గుజరాత్ వెళ్లారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు మోడీ స్వయంగా సిఫారసు చేసి శ్రీలంక, బంగ్లాదేశ్‌ల్లో అదానీకి మేలు కలిగించే ప్రయోజనాలు కల్పించారని కూడా కథనాలు వెలువడ్డాయి. అదానీ బొగ్గు స్కామ్‌ను కొన్ని నెలల క్రితం ప్రముఖ బిజినెస్ డైలీ ఫైనాన్షియల్ టైమ్స్ సంచలన వార్తా కథనం బయటపెట్టింది. ఇండోనేషియా నుంచి తక్కువ క్యాలరీలు కలిగిన నాసిరకం బొగ్గును కొనుగోలు చేసి ఎక్కువ క్యాలరీలు కలిగిన బొగ్గుగా నమ్మించి తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాన్‌జెడ్‌కో)కి అమ్మచూపడం ఈ బొగ్గుస్కామ్ అసలు బండారం. దీనిలో అదానీ సంస్థ మధ్యవర్తులకు 300 కోట్ల డాలర్లు ముట్టచెప్పినట్టు ఫైనాన్సియల్ టైమ్స్ ధ్రువీకరించింది. ఇలా ఎన్ని బయటపడినా అదానీకి ఏ దోషాలు అంటకపోవడం, కడిగిన ముత్యంలా బయటపడడం కేంద్రంలోని పెద్దల అండదండలే కారణం అన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.




# నటి కృష్ణవేణి కన్నుమూత

సంగీత దర్శకుడు ఘంటసాలకు కూడా తొలి అవకాశం ఇచ్చిన ఘనత ఆమెకే దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పంగిడిలో కృష్ణవేణి జన్మించారు. చిన్నతనం నుంచే నటనపై ఆసక్తితో నాటక రంగంలో ప్రవేశించారు. 1936లో అనసూయ అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో ఎన్నో చిత్రాల్లో నటించి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు.

# భారత్‌కు అమెరికా భారీ షాక్

డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. స్పేస్ ఎక్స్ సిఇఒ మస్క్ కూడా ఇటీవల తన ముగ్గురు పిల్లలతో సహా తన కుటుంబంతో కలసి మోడీతో భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ, ఇంధన శక్తి రంగాల్లో అవకాశాలపై ఉభయులూ చర్చించుకున్నారు. భారత్, యుఎస్‌లలో సుపరిపాలనకు కృషిపై వారు పత్రాలు మార్చుకున్నారు. కాగా, బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలు మార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌లకు అందజేస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకూ సాయం నిలచిపోనున్నది.

# కాంగ్రెస్ చోద్యం చూస్తుంది తప్ప.. ఏపీని అడ్డుకోవట్లేదు

బీడు భూములను కేసీఆర్ సస్యశ్యామలం చేస్తే.. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పంటపొలాలను ఎండబెట్టిందని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం ఏర్పడ్డ రాష్ట్రంలో ఒక్కొక్కొటిగా అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం గంగలో కలుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చేది వేసవి కాలమని.. తాగునీళ్లకు, సాగు నీళ్లకు కష్టం అని తెలిసి కూడా గాలిమోటర్‌లో ఢిల్లీ ట్రిప్పులు కొడ్తున్న ముఖ్యమంత్రికి అన్నదాతల గోస ఏం తెలుస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. కేఆర్ఎంబి పరిధిలోని త్రీ మెన్ కమిటీ దిక్కులేదని విమర్శించారు. సాగర్, శ్రీశైలంలో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నీమ్మకు నీరెత్తినట్టున్నగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. జాగో రైతున్న జాగో.. జాగో తెలంగాణ జాగో అని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం.. తెలంగాణ భవిష్యత్తు అయిన భావితరాలకు శాపం

హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కార్.. గురుకుల విద్యాసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ భవిష్యత్ అయిన భావితరాలకు శాపంగా మారిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాలు.. ఏడాది కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తమై అధ్వాన్న స్థితికి చేరాయని కేటీఆర్ పేర్కొన్నారు. నాడు డాక్టర్లు, ఇంజనీర్ వంటి ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు.. నేడు సరైన దిశానిర్దేశం లేక ధీన పరిస్థితి ఎదుర్కొంటున్నారు. నాడు గురుకులాల్లో సీటు కోసం పోటీ పడిన విద్యార్థులు.. నేడు గురుకులం పేరు చెబితే డీలా పడిపోతున్నారు. నాడు కడుపునిండా అన్నం తిని, అనుకున్న లక్ష్యాలను సాధిస్తే%ౌ%నేడు అన్నమో రామచంద్ర అనే రోజులొచ్చాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నాడు 41 వేల సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష రాసేందుకు లక్షా 68 వేల దరఖాస్తులు వస్తే.. నేడు 51 వేల సీట్లకు గాను 80 వేల దరఖాస్తులే వచ్చాయి. ఏడాది పాలనలో 50కి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్, ఇతర కారణాలతో మరణించినా కాంగ్రెస్ సర్కారులో కనీస చలనం లేదు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కనీస పరామర్శ లేకపోగా.. అంత్యక్రియలకు, పరామర్శకు వెళ్లే ప్రతిపక్షం మీద ఈ ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తున్నది అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాగో తెలంగాణ జాగో! అని కేటీఆర్ నినదించారు.

# చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

హైదరాబాద్ : ప్రస్తుత జీవనశైలికి అనుగుణమైన ఆహారం చిరు ధాన్యాలు అని టాలీవుడ్ వర్ధమాన తారలు వేద్విక, వాన్యా అగర్వాల్ అన్నారు. స్వల్ప పెట్టుబడితో 100 మంది మహిళా ఔత్సాహిక, దిగువ తరగతి ఆదాయ వర్గాల కోసం ఏర్పాటు చేసిన 100 మిల్లెట్ స్టోర్లను ఏకకాలంలో హైదరాబాద్‌లో తెలుగు రాష్ట్రాల ప్రఖ్యాత బిజినెస్ మెంటార్, డిజిటల్ మార్కెటింగ్ ట్రైనర్ శ్రీనివాస్ సరకదంతో కలిసి వేద్విక, వాన్యా అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద్విక, వాన్యా అగర్వాల్‌లు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కోసం చిరు ధాన్యాల వైపు చిరువ్యాపారులను ప్రోత్సహించడానికి ఇది ఓ బృహత్తర కార్యక్రమమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సరకదం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గత 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం ప్రకటన స్ఫూర్తితో తాము నెలకొల్పిన మిల్లెట్స్ నేషనల్ పోర్టల్ (మిల్లెట్స్ డాట్ న్యూస్) ద్వారా ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తులను ప్రజలకు చేరువ చేసే క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రైతులతో కలిసి పనిచేస్తున్నామన్నారు. స్వల్ప పెట్టుబడితో మిల్లెట్ స్టోర్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఔత్సాహిక వ్యాపారులకు అండదండలు అందిస్తున్నామని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో 1,280 మండలాల్లో ఈ మిల్లెట్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని వివరించారు.

# మెచ్చని కులగణన నచ్చని వర్గీకరణ!



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేసిన రెండు సర్వే ఫలితాల తీరు ఒకింత ఆందోళనకు, ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. నిర్లక్ష్యానికి నిలువుటద్దంలాగా అవి నిలుస్తున్నవి. వాటిలో మొదటిది బీసీ కులగణన కాగా, రెండోది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ. రెండు అంశాలు జనాభాతో ముడిపడినవే. రాష్ట్రంలో జనాభా తగ్గుదల నమోదు కానప్పుడు బీసీ జనాభా ఎలా తగ్గిందన్న దానిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం వెబ్సైట్ ప్రకారం 25-04-2024 నాటికి రాష్ట్రంలోని ఓటర్లు 3,32,32,318 మంది. పాఠశాల విద్యాశాఖ ప్రకారం 1-10వ తరగతి విద్యార్థుల సంఖ్య 59,33,001 కాగా, ఇంటర్ విద్యార్థులు సంఖ్య 6,13,306. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ లెక్కల ప్రకారం ఒకటి నుంచి పదేండ్ల వయసు కలిగిన పిల్లల సంఖ్య 59,33,001. మొత్తం 4,36,77,626 మంది. బడికి వెళ్లని ఒకటి నుంచి ఐదేండ్ల వయసున్న పిల్లల సంఖ్య దాదాపు 25 లక్షలు. ఈ లెక్కన చూసుకుంటే మొత్తం జనాభా 4 కోట్ల పైచిలుకు ఉండాలి. కానీ, బీసీ కులగణనలో 3,54,77,554 మాత్రమే ఉన్నారు. 2014లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కేవలం 24 గంటల్లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ జనాభా 3,63,95,794. ఇప్పుడు పదేండ్ల తర్వాత కులగణన చేస్తే నిజానికి జనాభా పెరగాలి. కానీ, తగ్గడం కులగణన విశ్వసనీయతను ప్రశ్నిస్తున్నది. 2014లో బీసీలు 51 శాతంతో 1,85,61,856 ఉన్నారు. 2024 కులగణన ప్రకారం 1,64,09,179 తో 46.25 శాతానికి పడిపోయారు. మరి ఈ పదేండ్లలో 21,52,677 మంది బీసీలు ఏమయ్యారో ప్రభుత్వం చెప్పడంలేదు. అనూహ్యంగా ఓసీ జనాభా పెరగడం గమనార్హం. 2014లో 31,29,160 (8శాతం)గా ఉన్న ఓసీ జనాభా ఇప్పుడు 13.31 శాతానికి ఎగబాకి 47,19,115కి చేరడం విశేషం. ఇక, ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూకుడుగా పోవాలనుకున్నారు. మంత్రివర్గ ఉపసంఘం, జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, దానికి 60 రోజుల గడువు విధించారు. కనీసం ఆరు నెలల నుంచి సంవత్సర సమయం కేటాయించాల్సింది పోయి అరవై రోజుల గడువు మాత్రమే విధించడం అనుమానాలకు, సందేహాలకు తావు ఇస్తున్నది. 82 రోజుల్లో సమర్పించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ బయటకు రాకపోయినా దానిలోని అంశాల ఆధారంగా క్యాబినెట్ ఆమోదంతో అసెంబ్లీలో చర్చకు ప్రతిపాదించిన అంశాలు తప్పులతడకగా ఉన్నాయి. అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు తీర్పు కేసును సివిల్ అప్పీల్ నంబర్ 2317/2011 బదులు 2017/2011 గా వర్గీకరణ ప్రతిపాదిత అంశంగా పేర్కొనడం ఆశ్చర్యమే. 2011 జనాభా లెక్కల ప్రకారం 59 ఎస్సీ కులాల స్త్రీ పురుషుల మొత్తం జనాభా 54,32,680. వీటి ఆధారంగా చెప్పిన ప్రతిపాదిత మూడు క్యాటగిరీల్లో ఎ-లో 15 కులాల మొత్తం జనాభా సంఖ్య 1,71,625. బి-క్యాటగిరీలో 18 కులాల మొత్తం జనాభా 32,74,377. సి- క్యాటగిరీలోని 26 కులాల మొత్తం జనాభా 17,71,682 గా పేర్కొన్నారు. వీటి మొత్తం 52,17,684. అంటే 2011 జనాభా లెక్కల ప్రకారం 59 ఎస్సీల కులాల మొత్తం జనాభా కంటే 2,14,996 తక్కువ. దీనిని బట్టి కమిషన్ పనితీరు ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. బీసీ సంఘాలు కులగణనను ఆహ్వానించినప్పటికీ లెక్కలను మాత్రం మెచ్చుడంలేదు. ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేసినవారికి కేటాయింపులు నచ్చుడం లేదు. తాము 13 శాతం డిమాండ్ చేశామని, కనీసం 11 శాతమైనా కేటాయిస్తూ సరిచేయాలని కోరుతున్నారు. ఎ- క్యాటగిరీలో పంబాల, మన్నె కులాలను చేర్చుడాన్ని ఉపకులాల సంఘాల వారు వ్యతిరేకిస్తున్నారు. బి-క్యాటగిరీ వారు అదనపు కోటా కావాలంటున్నారు. సి- క్యాటగిరీలోని నేతకాని వారు తమకు ప్రత్యేక గ్రూపు కేటాయించాలంటున్నారు. వర్గీకరణను ఆహ్వానించిన మాల మేధావులు సైతం గ్రూపుల కేటాయింపుల ప్రామాణికతను ప్రశ్నిస్తున్నారు. రామచంద్రరాజు కమిషన్ సూచించిన ఆంత్రోపలోజికల్, వృత్తులు, వాటి ఆధారిత గ్రూపుల కేటాయింపు నియమం పాటించలేదని, ఉషామెహ్రా కమిషన్ సిఫార్సుల వాసన ఊసేలేదని తిరస్కరిస్తున్నారు. కులగణన కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సంఘాలు మినహా ఎవరిమెప్పు పొందడంలేదు. ఇక వర్గీకరణ ప్రామాణికత, శాస్త్రీయత న్యాయ సమీక్షలో మాత్రమే తేలనుంది. కాలపరిమితి విధించుకొని కార్యక్రమం ముగించి కాలరెత్తుకోవాలనుకుంటే కాలుజారి పడ్డట్టు అయింది.

# ఎంఎల్‌సి ఎన్నికల్లో బిసిల ఓటు బిసిలకే

**బిసి అభ్యర్థులకు మద్దతుగా కరీంనగర్ నుండి బిసిల టూర్**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

హైదరాబాద్ : రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎంఎల్‌సి ఎన్నికలలో బిసి అభ్యర్థులను గెలుపించు కోవాడానికి ' బిసిల ఓటు బిసిల కే' అనే నినాదం తో ఈనెల 17 నుండి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సభలు సమావేశాలు ఏర్పాటు చేసినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులా శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పూల రవీందర్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలలో మాల్క కొమురయ్య, ఇదే నియోజకవర్గం పట్టభద్రుల నుండి ప్రసన్న హరికృష్ణ లకు బిసి సంక్షేమ సంఘం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో అగ్రకులాల ఆధిపత్యాన్ని ఓడించి బడుగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి రాజకీయాలకు అతీతంగా బిసిలు ఏకం కావాలని, చట్టసభలో బిసిల ప్రాతినిధ్యం పెరిగి బిసిల వాణి చట్టసభలలో వినిపించడానికి ఎంఎల్‌సి ఎన్నికలలను వేదిక చేసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో ముగ్గురు బిసిలను గెలిపిస్తే వచ్చే 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో బిసిలకు వంద శాతం రాజకీయాధికారం సిద్దిస్తుందని, బిసి సిఎం అవడం ఖాయమని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# తొక్కిసలాటకు అదే కారణం..

**ఢిల్లీ ఘటనపై ప్రాథమిక నివేదిక విడుదల చేసిన రైల్వే శాఖ**





ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటపై రైల్వే శాఖ ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించిందని ప్రాథమిక నివేదికలో పేర్కొంది. నిన్న రాత్రి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావడం కొంత ఆలస్యమైందని రైల్వే శాఖ తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఆ సమయంలో కుంభమేళాకు వెళ్లాల్సిన ప్రయాణికులు ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ కోసం 14వ ప్లాట్‌ఫామ్‌పై వేచి ఉన్నారని తెలిపింది. ఇంతలో 12వ ప్లాట్‌ఫామ్‌పై ప్రత్యేక రైలును ప్రకటించారని చెప్పింది. దీంతో దానినే తాము ఎక్కాల్సిన రైలుగా చాలామంది భ్రమించి అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నించారు.. ఇలా ప్లాట్‌ఫామ్ మారేందుకు ప్రయాణికులు అందరూ ఒక్కసారిగా కదలడంతో తొక్కిసలాట జరిగిందని పేర్కొంది. కుంభమేళాకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించిందని రైల్వే అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి 10 గంటల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. ఈ ఘటనపై స్పందించిన రైల్వే శాఖ ఇప్పటికే మృతులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

# ఢిల్లీ తొక్కిసలాటపై ట్వీట్‌ను ఎడిట్ చేసిన ఎల్జీ.. ప్రతిపక్షాలు విమర్శ

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రాణనష్టం జరిగినట్లు తొలుత పేర్కొన్నారు. ఆ తర్వాత దానిని ఎడిట్ చేశారు. దీంతో ప్రతిపక్షాలు ఆయనను విమర్శించాయి. కుంభమేళా వెళ్లే ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో శనివారం రాత్రి ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగింది. 18 మంది మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాగా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఈ సంఘటనపై సోషల్ మీడియాలో స్పందించారు. ఈ తొక్కిసలాటలో ప్రాణనష్టం జరిగిందని, పలువురు గాయపడినట్లు తొలుత ఎక్స్‌లో పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఆ తర్వాత నిమిషాల్లోనే ఆ ట్వీట్‌ను ఆయన ఎడిట్ చేశారు. మరణాల ప్రస్తావన తొలగించారు. దురదృష్టకర సంఘటనగా పేర్కొన్నారు. మరోవైపు తొక్కిసలాటపై సోషల్ మీడియాలో పోస్ట్‌ను ఎల్జీ సక్సేనా ఎడిట్ చేయడంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ఈ సంఘటనను తక్కువగా చూపించేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రయత్నించినట్లు ఆప్ ఆరోపించింది. కేంద్రం నియమించిన ఎల్జీ తన బాధ్యత నుంచి తప్పించుకునేందుకు ఇలా చేశారని విమర్శించింది. శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడా ఎల్జీ తీరును తప్పుపట్టారు.

# లండన్‌లో వృక్షార్చనతో కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం శుభసందర్భాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ జనరల్ సెక్రటరీ, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేపట్టిన వృక్షార్చనలో ఎఫ్డీసి మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం కుటుంబసమేతంగా ఆదివారం పాల్గొని లండన్‌లో మొక్కలు నాటారు. కెసిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భగవంతుని ఆశీస్సులతో వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్టు అనిల్ కూర్మాచలం తెలిపారు. అందరూ వృక్షార్చనలో పాల్గొని 'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి' విజయవంతం చేయాలని కోరారు. పచ్చదనం కోసం మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ చేస్తున్న కృషి చాలా గొప్పదని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని అనిల్ పిలుపునిచ్చారు. రాబోయే తరాలు సంతోష్‌ని ఖచ్చితంగా గుర్తుపెట్టుకుంటాయని, 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా చరిత్రలో నిలిచిపోతుందని అనిల్ కూర్మాచలం పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బెన్ నగరంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ క్వీన్స్ ల్యాండ్ కన్వీనర్ విన్నీ తుమకుంట అధ్వర్యంలో సభ్యులందరు ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు చేసి, వృక్షార్చనతో అభిమానుల మధ్య కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నీ తూముకుంట మాట్లాడుతూ, అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా తెలంగాణను నిలిచిన కెసిఆర్ ధీర్ఘాయుష్యుతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని ఆకాంక్షించారు. వృక్షార్చన కార్యక్రమంలో తరుణ్ కొండం,రవి బతుక, శ్రీవేకర్ రెడ్డి పుల్యాల,రాజేష్ గుట్ట,రాకేష్ కాస, సంతోష్ రెడ్డి, మధు, శ్రీనివాస్ ఏలిజాల,యుగేందర్ రెడ్డి, రవి యాదవ్‌లు పాల్గొని మొక్కలు నాటారు. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేశారు. తెలంగాణ అభివృద్ధిలో కెసిఆర చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ప్రసంగాలు చేశారు. కెసిఆర్ దార్శనికత, నాయకత్వం, తెలంగాణ రూపకల్పనపై జరిగిన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలు న్యూజిలాండ్‌లోని తెలుగువారిలో సమైక్యత, తెలంగాణ పట్ల ప్రేమను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమం న్యూజిలాండ్ బిఆర్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు రామా రావు, కిరణ్ పోకల, ప్రధాన కార్యదర్శి అరుణ్ ప్రకాశ్ న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ న్యూజిలాండ్ సీనియర్ నాయకుడు కళ్యాణ్ రావు నాయకత్వంలో నిర్వహించారు. బిఆర్ఎస్ సభ్యులు ప్రకాశ్ బిరాదార్, సుధీర్ బాబు రాచపల్లి, డా. మోహన్ రెడ్డి, పీ.వి.ఎన్ రావు, మరియు శ్రీనివాస్ పుదారి వంటి నాయకులు పాల్గొన్నారు.

# ఉచితాలకు బ్రేక్ పడేనా ?



ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించేసంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది.పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధికోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటి వలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీం కోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయంలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఆదేశాలు: యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జులై 2013న సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలను తెలిపింది. 'ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీ చేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించక ముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల సంఘం సూచనలు: సుప్రీం కోర్టు ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8వ భాగం లో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరులకోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మేనిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చుడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాల వ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటికంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల, హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు


# సంపాదకీయం

## తెలంగాణగుండెపై చెరగని సంతకం

### ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మదినం

అసూయాద్వేషాలు ఆపాదమస్తకాన్ని దహిస్తుంటే ఆ మనిషి ప్రవర్తన ఎలా ఉంటుంది? నిరాశా నిస్పృహలు నిలువెల్లా పోటెత్తి పోతుంటే ఆతని మానసిక అలజడి ఎట్టుంటుంది? అచ్చం ఇప్పటి తెలంగాణ పాలకుడ్ని చూసినట్టే ఉంటుంది. ఆయన మానసిక ప్రవర్తన ఇంచుమించు ఉన్మాద స్థితినే తలపిస్తున్నది. బాధాకరం. తెలంగాణ జన స్వభావంలో మరణ ప్రీతి ఉన్నది కానీ అసూయ, ద్వేషభావం లేదు. చంద్రబాబు పంచన ఉన్నప్పుడు సంబోధించిన బలి దేవతకు 600 ఆత్మ బలిదానాలు సమర్పిస్తే గానీ తెలంగాణ రాలేదు. 'నా వాళ్ల బలి ఎందుకు కోరుతున్నావు నన్నే మింగు' అని కేసీఆర్ సావు నోట్లే తల పెడితే గానీ ఆ తల్లికి మన గోస సుతి ముట్టలేదు. ఇవాళ తీతువ పిట్టలు నీతులు చెప్తున్నయి. తోడేళ్లు తొడలు చరుస్తున్నయి. కొంద్రాసిగాళ్లు ఏకంగా చావు కోసం తారాడుతున్నయి. ఉద్యమ నేతకు తెలంగాణ సమాజంలో జీవించే హక్కు లేదట. 'తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో' అని ఢిల్లీ వెల్లిన సారు మేళతాళాలు, డప్పుల దరువులు, మంగళ హారతుల నడుమ మళ్లీ హైదరాబాద్‌లో అడుగుపెట్టినందుకా! 60 ఏండ్ల ఆకాంక్ష, నాలుగు కోట్లమంది ఆపేక్షను హారతి పళ్లెంలో పెట్టుకొని తెచ్చినందుకా! పిట్టల గాయాలకు పసుపు రాసి నింగిలోకి ఎగరేసినట్టు లగచర్ల గిరిజన బిడ్డల కోసం తన్లాడినందుకా? రాలిన పువ్వులను ఏరి పూమాలలుగా గుదిగుచ్చి దేవుని మెడలో వేసినట్టు, హైడ్రా చిదిమిన బడుగు బతుకుల భుజం తట్టి భరోసా నింపినందుకా? పసిగుడ్డును పురిట్లోనే వడ్ల గింజలు వేసి ఉసురు తీయబోయినట్టు ఓటుకు నోటుతో తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయాలన్న దుష్ట పన్నాగాల నుంచి కాపాడుకొని తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టినందుకా? కాళేశ్వరం, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ఎత్తిపోతలతో కోటి ఎకరాల మాగాణాన్ని తడిపినందుకా? 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి అన్నదాత వెన్ను నిమిరినందుకా? 2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు 51 శాతం ఉన్న బీసీల సంఖ్య , కాంగ్రెస్ చేసిన కులగణన సర్వేలో 46 శాతానికి ఎలా తగ్గిందని ఆ పార్టీ బీసీ నాయకులే నిగ్గదీసి కడుగుతున్నరు. సీఎంగా రేవంత్‌రెడ్డికి దిద్దుబాటు చర్యలు వారికి సమాధానం చెప్పేటట్టు ఉండాలి గానీ, కేసీఆర్, కేటీఆర్ సర్వేలో పాల్గొనలేదు, హరీశ్‌రావు కులగణన లెక్కలకు రాలేదని సీఎం ఆరోపణలు చేయ డం బాధ్యతా రాహిత్యం. కేసీఆర్, కేటీఆర్ కులగణన సర్వేలో పాల్గొంటే బీసీలకు ఒరిగేదేముంది? వారు దూరంగా ఉంటే పోయేదేముంది? సీఎం ప్రస్తావించిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, డీకే అరుణ, పోచంపల్లి.. వారెవరూ బీసీలు కాదు. వారు కులగణనలో పాల్గొంటే బీసీ జనాభా పెరుగుతుందా? అనే ఆలోచన చేయకుండా, వెనుకటి కెవరో బుద్ధిమంతుడు 'దూడ గడ్డికోసం తాటిచెట్టు ఎక్కినట్టు' అటుపోయి ఇటుపోయి కేసీఆర్ మీద పడటం తెలంగాణ సమాజం గమనిస్తున్నది. వయసుకు తగని మాటలు, పదవికి తగని తిట్ల దండకాన్ని నిత్య పారాయణం చేస్తున్నా కేసీఆర్ భరించారు. క్షమించారు. ఆయన మహాభారతం, రామాయణం వంటి పురాణేతిహాసాలను ఔపోసన పట్టిన నిర్వికారుడు. విలువల వైరుధ్యాలను, నైతిక సంఘర్షణను రాజకీయ ప్రయోజనాలకు ఆపాదించడాన్ని నిర్ద్వంద్వంగా తృణీకరించిన నిరాకారి. తెలంగాణ సమాజానికి అందివచ్చిన కర్మయోగి. అల్ప అభియోగాలకు, తుచ్ఛ కూతలకు రేషపడి, గమ్యాన్ని ముద్దాడే యుద్ధాన్ని వదిలి పెట్టి మచ్చర్ పహిల్వాన్లతో కొట్లాటకు ఆరాట పడి ఉంటే తెలంగాణ వచ్చేదే కాదు. ఎన్ని అవమానాలను దిగమింగి ఉంటడు. ఎన్ని ఆరోపణలను గంభీరంగా మోసి ఉంటడు. సొంత కూతురును నిర్దాక్షిణ్యంగా బంధించిన దుష్ట దినాలను, అదే అలుసుగా గోటికాడి నక్కలు ఊళ పెట్టినప్పుడు గుండె గాయాన్ని మౌన మునిలా మునిపంటి కింద అదిమి పెట్టుకున్నారే గానీ, కన్నెత్తి చూడని కర్మయోగి. ఫామ్‌హౌస్ పాలన అని కాంగ్రెస్ నేతలు ఎన్ని రాళ్లు వేసినా జనం ఫామ్‌హౌస్‌కే జై కొట్టారు. ఫామ్‌హౌస్ అంటే పాడికి, పంట చేనుకు నీడ. అందులో కేసీఆర్ ఫామ్‌హౌస్ ప్రత్యేకం. అది నిత్య పరిశోధనాలయం. 60 ఏండ్ల తెలంగాణల వరిపంట మీద ఎవరికైనా సోయి ఉందా? ఆంధ్ర వాళ్ల కోసం రూపొందించిన వంగడాలను మనకు బలవంతంగా అంటగట్టారు కానీ, కేసీఆర్ ఆలోచన చేసేంత వరకు మనకంటూ ఒక విత్తనం ఉన్నదా? ఉద్యమ నాయకుడే పాలకుడై రోత పాలనకు పాతరేసి, సరికొత్త తెలంగాణ నిర్మాణం చేశారు. పాలకుడిగా పంట భూముల మీద ఆకుపచ్చని సంతకం చేశారు. చెరువుల పునరుద్ధరణ జరిగి తెలంగాణ జరంత నిమ్మలపడ్డ తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ మన గాలికి తగ్గట్టుగా వరి వంగడాల సృష్టిపై దృష్టి పెట్టిండు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను పురమాయిస్తే బతుకమ్మ బీజాలు మొలకెత్తి, భూమికి బరువయ్యేంత ధాన్యం పండింది. తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048) బీజాలు జీవం పోసుకొని దేశ ధాన్యం మార్కెట్‌నే కుదిపేశాయి. క్వింటా ధర రూ. 3545 పలికింది. బతుకమ్మ వడ్లు, తెలంగాణ సోనా వరిసాగులో విప్లవం తెచ్చింది. అటు జల విప్లవం ఇటు హరిత విప్లవంతో తెలంగాణ వ్యవసాయ రూపు రేఖలే మారిపోయినయి. ఈ విత్తనాలు కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచే వచ్చినయి. 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతన్న పెట్టుబడికి చేయూతనిచ్చిన రైతు భరోసా, బీడు బడిన తెలంగాణకు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో నీళ్లు తాపింది ఫామ్‌హౌస్ పాలనే. అందుకే ఈ మధ్య కాంగ్రెస్ పార్టీ సొంత వేదికగా పెట్టిన ఆన్‌లైన్ సర్వేలో ఆ పాలన మళ్లీ రావాలని కోరుకున్నరు. ఉద్యమకారునిగా కేసీఆర్ వేసిన ప్రతి అడుగు చరిత్రాత్మకమే. అది ప్రపంచ ఉద్యమాల్లో వేరే కాలంలో, మరో స్థలంలో ప్రజా చైతన్యానికి ప్రేరణ ఇస్తుంది. ఒక్కొక్కసారి కేసీఆర్ పోకడ దూకుడుగా అనిపిస్తుంది. మరు ఘడియలో మందకొడి గమనం అన్నట్టుగా తోస్తుంది. కానీ, ఆయన ప్రతి అడుగులో శాస్త్రీయత ఉంటుంది. ప్రతి ఆలోచనలో అంచనా గట్టిన వెయ్యి మెదళ్ల సంఘర్షణ ఫలితం ఉంటుంది. ఇక్కడో సంఘటన గుర్తు చేయాలి. 2000వ సంవత్సరంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచింది. అదే ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ చంద్రబాబు నిర్ణయాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఆంధ్ర వ్యవసాయం, తెలంగాణ కాపురం రెండూ ఒకటి కాదని తెగేసి చెప్పిండు. ఆంధ్ర తీరు మాకు పారే నీళ్లు లేవు. మాది బావుల మీది కాపురం. కరెంట్ బిల్లుల పెంపు వరి రైతుకు ఉరితాడు అయితదని నిలదీసిండు. అయినా చంద్రబాబు వినలేదు. వెనక్కి తగ్గలేదు. కేసీఆర్ దూకుడు ప్రదర్శించారు. రైతు హంతక ప్రభుత్వంలో తాను ఉండలేనని బహిరంగ లేఖ రాశారు. బరి గీసి ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమానికి ముగ్గు పోసిండు. 2001 ఏప్రిల్ 7న తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించారు. అప్పట్లో అందరు కేసీఆర్‌ది దూకుడు తనం అన్నరు. ఒంటరి ప్రయాణం అన్నరు. ఆంధ్ర మేధావులైతే చంద్రబాబు ముందు తేలిపోతారని అన్నారు. కానీ, ఎవరు తేలిపోయారో చరిత్రకు తెలుసు. నిజానికి టీఆర్ఎస్ ఏర్పాటుకు రెండు మూడేండ్ల ముందు నుంచే తెలంగాణ రైతాంగం కన్నీటిని కేసీఆర్ చూశారు. రైతు కష్టాన్ని పరిశీలించారు. జనబంధాలతో ముడిపడిన సాహిత్యాన్ని విస్తృతంగా అధ్యయనం చేశారు. ప్రజలు ఏం కోరుకున్నారో ఒక అంచనాకు వచ్చినాకే గులాబీ జెండాకు రూపం ఇచ్చి రైతు పక్కన నిలబడ్డ సారు నిండు నూరేళ్లు పాలించాలని కోరుకుంటూ..

## గ్రంథాలయాలను ఆధునీకరించాలి



### అందుబాటులో పుస్తకాలను ఉంచాలి

### ఇంటర్నెట్ సౌకర్యం బలోపేతం చేయాలి

హైదరాబాద్ : రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తాకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విదంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు.

## మధ్యవర్తిత్వమే ఎంతో మేలు

పార్టీలు ఓడిపోవడం, ప్రభుత్వాలు పడిపోవడం, రాజ్యాలు కూలిపోవడం, రాజులు దిగిపోవడం, వెన్నుపోట్లు, పన్ను పోట్లు, ధరలు పెరగడం, డాలర్లు కరగడం, ఒకటేమిటి భుక్తాయాసం నుంచి ఆకలి కేకల వరకు.. కూలీ డబ్బుల నుంచి కుల గణనాల వరకు.. ఏదో ఒక సమస్యతో ప్రజలు చచ్చేవరకు బతకాలి కనుక బతుకుతూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఉన్నవాళ్లు ఉన్న పళాన ఉండలేక ఏదో ఒక సమస్యతో తమ కుటుంబాల్లో తామే నిప్పులు పోసుకుంటున్న వార్తలు పేపర్ తెరిస్తే కనిపిస్తూనే ఉన్నాయి. టీవీ పెడితే వినిపిస్తూనే ఉన్నాయి. మీర్‌పేటలో భార్యను ముక్కలుగా కోసి వండిన సంఘటనైనా, ఆస్తికోసం తాతను 73 సార్లు పొడిచి, అడ్డం వచ్చిన తల్లిని నరకడానికైనా వెనుకాడని మనవడి వైనమైనా నిన్నా మొన్నటిదే. కులాంతర వివాహం చేసుకుందని 28 ఏళ్ల కానిస్టేబుల్ నాగమణిని ఇబ్రహీంపట్నంలో కుటుంబ సభ్యులే హతమార్చింది గత నవంబర్ లోనే. ఇలా చెప్పుకుంటూ పోతే తెల్లారదు. రాసుకుం టూ పోతే వాయిదా కాగితాలు సరిపోవు. కూలి పనులు చేసుకునే వారి నుంచి కోటీశ్వరుల వరకు కలహాలు లేని కుటుంబాలు లేవు. కలతలు లేని కాపురాలు లేవు. దేశంలో దినదినం పెరుగుతున్న కుటుంబ కలహాలను దృష్టిలో ఉంచుకుని కుటుంబ తగాదాలు సత్వరం పరిష్కృతమైతే జనజీవనం సాఫీగా సాగుతుందని, కలహాల్లేని కాపురాల్లో ప్రజలు దేశాభివృద్ధికి ఉపయోగపడతారని భావించి 1984లో ప్రభుత్వం కుటుంబ కోర్టుల చట్టం తెచ్చింది. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా రాష్ట్రాల్లోని హైకోర్టులను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ కోర్టులను ఏర్పాటు చేశాయి. వైవాహిక వివాదాలు, ఇతర కుటుంబ తగాదాలు ఈ కోర్టుల్లో పరిష్కృతం అవుతాయి. న్యాయవాదుల అవసరం లేకుండా ఈ కోర్టుల్లో కక్షిదారులు తమ కేసులను తామే వాదించుకోవచ్చు. న్యాయవాదులు కుటుంబ కలహాల్లో కలుగజేసుకోకూడదని, వారు ఈ కుటుంబ కోర్టులకు రాకూడదని కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ చెప్తున్నది. పెండ్లిళ్లు, విడాకులు, గృహహింస, కుటుంబ, ఆస్తి తగాదాల్లో ముందుగా రావాల్సింది ఈ కోర్టులకేనని చట్టం చెప్తున్నది. ఇలా ఏర్పడ్డ కుటుంబ కోర్టులు దేశం మొత్తం మీద 850 ఉన్నాయి. వాటిల్లో పేరుకుపోయిన కేసులు 11.95 లక్షలకుపైగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా ఉన్న 189 కుటుంబ కోర్టుల్లో 3.95 లక్షల కేసులు మూలుగుతుండగా, 37 కుటుంబ కోర్టుల్లో 1.12 లక్షల కేసులతో దేశంలోనే కేరళ రెండో స్థానంలో ఉన్నది. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే తెలంగాణలో 23 కోర్టుల్లో 18,600 కేసులు, ఆంధ్రప్రదేశ్‌లో 17 కుటుంబ కోర్టుల్లో 14,300కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కోర్టులు, కేసుల నంబర్లు పక్కన పెడితే దినదినం కుటుంబాల్లో తగాదాలు పెరుగుతున్నాయని, ప్రజలు ప్రత్యామ్నా య మార్గాలు ఎంచుకోకుండా ప్రాణాలు తీసుకుంటున్నారనేది అక్షర సత్యం. పెళ్లయిన మొదటి వారం నుంచి మొదలు, పిల్లలు పుట్టి, వారి పెళ్లిళ్లు, వారికి పిల్లలు పుట్టిన తర్వాత కూడా వృద్ధ దంపతులు విడాకుల కోసం, సయోధ్య కోసం కలిసి ఎలా ఉండాలన్న సలహాల కోసం అటు కోర్టులకు, ఇటు మధ్యవర్తిత్వ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. పెళ్లయిన మూణ్నాళ్లకే విడాకులు కోరిన జంట మధ్య, పెళ్లయిన 30 ఏళ్ల తర్వాత ఓ జంట మధ్య మధ్యవర్తిత్వం నిర్వహించి, వారిని ఒకటి చేసిన దాఖలాలు మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఉన్నాయి. కాపురాల్లో కలహాలు ఏర్పడినప్పుడు తప్పనిస రిగా కోర్టులకు ఎక్కాల్సిన అవసరం లేదు. కోర్టులకు వెళ్లకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా సమస్యను పరిష్కరించు కోవడానికి నేడు అనేక మార్గాలు ఉన్నాయి. ఈ మార్గాలకు చట్టబద్ధత కూడా ఉంది. ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి నేడు అనేక మార్గాలు ఉన్నాయి. ఈ మార్గాలకు చట్టబద్ధత కూడా ఉన్నది. మొట్టమొదటగా 2002 జూలై 1న మన సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను సవరించి సెక్షన్ 89ను చేర్చారు. వ్యక్తుల మధ్య ఉన్న తగాదాలు కోర్టులో ఉన్నప్పుడు విచారణ సమయంలో కక్షిదారులు తమ సమస్య తామే పరిష్కరించుకునే అవకాశం ఈ సవరణ కల్పిస్తుంది. అటు తర్వాత ప్రతికోర్టులోను కోర్టు అనుబంధ మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రైవేటు రంగంలో కూడా మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పడి కక్షిదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి దోహదం చేస్తున్నాయి. వీటన్నిటినీ గుర్తిస్తూ భారత ప్రభుత్వం 2023 సెప్టెంబర్‌లో మధ్యవర్తిత్వ చట్టం తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రైవేటు రంగంలో ఏర్పడ్డ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో తీసుకున్న నిర్ణయాలు కూడా కోర్టు డిగ్రీతో సమానమని మధ్యవర్తిత్వ చట్టం 2023 చెప్తున్నది. తమ సమస్యను గోప్యంగా తామే పరిష్కరించుకునే అవకాశాలు మధ్యవర్తిత్వ చట్టం, మధ్యవర్తిత్వ సంస్థలు కల్పిస్తున్నాయి. నైజం ప్రజల్లో ఎంతకూ పోవడం లేదు. మధ్యవర్తిత్వ కేంద్రాలు స్వచ్ఛందంగా పనిచేయడానికి ఆర్బిట్రేషన్ కేంద్రాలు అనుకున్నట్టు పనిచేసే అవకాశం కల్పించడానికి 2023, 2019లో ప్రభు త్వం ప్రతిపాదించిన మధ్యవర్తిత్వ కౌన్సిల్, ఆర్బిట్రేషన్ కౌన్సిళ్లు తొందరగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార కేంద్రాలకు మార్గదర్శనం చేయాల్సిన అవసరం ఉంది. మధ్యవర్తిత్వానికి ఇవ్వాల్సిన ప్రాచుర్యం ఇస్తే కుటుంబ తగాదాలే కాకుండా వ్యాపార, వాణిజ్య, ఆస్తి, వినియోగదారుల సమస్యలన్నీ కోర్టు బయటే పరిష్కారమై సంసారాలు రట్టు కాకుండా సమయం డబ్బు సంబంధ బాంధవ్యాలు చెడకుండా ఉంటాయి.

## బిఆర్ఎస్ హయాంలో ఎంతో సాధించాం

### దానిని కొనసాగించే ప్రయత్నం చేయాలి :ఎమ్మెల్యే


జగిత్యాల : దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. ఇప్పుడు అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఒకేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు.

## వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టరాదు

ఏలూరు : వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించడాన్ని లెఫ్ట్ పార్టీల నేతలు తప్పుడుపడుతున్నారు. ఇది ఉచిత విద్యుత్ పథకం ఎత్తివేసే కుట్రలో భాగమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పంపు సెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపును వెంటనే నిలుపుదల చేయాలని, విద్యుత్ మీటర్లు బిగించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కొత్తగా ఏర్పడబోతున్న చంద్రబాబు ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని అన్నారు. రైతులు దీర్ఘకాలం పోరాటాలు చేసి వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్‌ను సాధించు కోవడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం రైతుల మెడలో ఉరితాళ్ళు వేయడమే అన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి మంగళం పాడేందుకే జగన్ ప్రభుత్వం జీవోను తెచ్చిందన్నారు. మోటార్లకు మీటర్లు బిగించడమంటే రైతుల మెడలకు ఉరితాళ్ళు బిగించడమేనని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే జీవో రద్దు చేయాలని అన్నారు.

## సంపదతో పాటే శత్రువుల రాక !

తిరుమల : మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకింరే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభపెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది.



ఆధ్యాత్మికం

# అంగరంగ వైభవంగా సాముహిక వివాహాలు

- సాముహిక వివాహ వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్..
- ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం
- అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు
- నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు సేవలు చేయడం గొప్ప విషయం



**ఇల్లందకుంట ఫిబ్రవరి 16 (ది క్రైమ్ న్యూస్):** నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహ వేడుకలు జరపడం మంచి కార్యక్రమమని,ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఇళ్ళందకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పదకొండు మంది జంటలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి-అనిత దంపతులు అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వోడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పత్తి కృష్ణా రెడ్డి నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబ సభ్యులకు వివాహ వేడుకలు జరిపించడం గొప్ప విషయమని, ఈ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరపాలని ట్రస్టు నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణారెడ్డి దంపతులను ప్రణవ్ సన్మానించారు. - పేద వాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు.. పత్తి కృష్ణారెడ్డి పేదవాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు చేస్తామని పీసీసీ సభ్యులు కృష్ణారెడ్డి అన్నారు. సామూహిక వివాహాల అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉచిత అంబులెన్స్ సౌకర్యంతో పాటు, వేసవి దృష్ట్యా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరా చేస్తామని తెలిపారు. ట్రస్టు ఏర్పాటుకు కృషి చేసిన కుటుంబ సభ్యులకు, సహకరిస్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు,ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా...

- ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాల్లు
- ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి16(ది క్రైమ్ న్యూస్):** స్వదేశీ సంస్థలు, వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో, దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖులతో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాంలు, సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాంకు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి, ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు.. 1991లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజాల వ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .



# కుంభమేళాకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదం

## - ప్రమాదంలో ధర్మపురి వాసి ప్రమీల మృతి





ధర్మపురి, ఫిబ్రవరి 16, (ది క్రైమ్ న్యూస్): కుంభమేళాకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో ధర్మపురి వాసి ప్రమీల మృతి చెందిన సంఘటన మధ్యప్రదేశ్ లోని రేవా మండలంలో చోటుచేసుకుంది. ప్రమాదానికి గల కారణాలను ప్రమీల కుమారుడు వెంగల శ్రీనివాస్ వివరించారు. తాము ఫిబ్రవరి 7న కుంభమేళా దర్శనానికి కుటుంబంతో సహా ఇరుగు పొరుగు వారు కలిసి రెండు కార్లలో ధర్మపురి నుండి వెళ్లామని శ్రీనివాస్ పేర్కొన్నారు. కుంభమేళా దర్శనానతరం అయోధ్య రాములోరిని, అక్కడి నుండి తిరుగు ప్రయాణం లో కాశీ క్షేత్రాన్ని దర్శించుకొని వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని, ఎదురుగా వస్తున్న వాహనాన్నీ తప్పించబోయే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు శ్రీనివాస్ వివరించారు. ఫిబ్రవరి 13న జరిగిన ఈ ప్రమాదం లో తమ తల్లికి కొద్దిపాటి గాయాలు కాగా మధ్యప్రదేశ్ లోని రేవా మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించినట్లు ప్రమీల కుమారుడు వెంగల శ్రీనివాస్ తెలిపారు. ప్రమాదం కు గురైన కారు నెంబర్ టిజి.02 బి.0378 గల కారులో వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం లో గాయపడిన ప్రమీల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుమారుడు శ్రీనివాస్ తెలిపారు. మృతి చెందిన ప్రమీలకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమీల ధర్మపురి గోదావరి నది తీరాన కొబ్బరికాయలు అమ్ముతూ జీవనం సాగిస్తుందని, ఇటీవలనే భర్త గుండెపోటుతో మృతి చెండినట్లు స్థానికులు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ విప్ అడ్లూరి





**పెగడపల్లి,ఫిబ్రవరి 16 (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా పేగడపల్లి మండలలో పర్యటించి పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల హారిక ఇద్దరు పిల్లలు ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని హారిక శుక్రవారం మృతి చెందింది కృష్ణంత్,లక్ష్మీ ఇద్దరు పిల్లలు హైదరాబాద్%శ్రీ% లో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రోజున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి పార్థివ దేహాలకు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్ర రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు ఓరుగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, నాయకులు కడారి తిరుపతి, బండారి శ్రీనివాస్, సురకంటి సత్తిరెడ్డి, వెళ్ళమ బలరాం రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, అజ్మీర స్వామి నాయక్, తిరుపతి నాయక్, లింగంపల్లి మహేష్, మిట్టపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి చేతులు నరికేసిన నిందితులను ఉరి తియ్యాలి

## - పేగదపల్లి దళిత సంఘాల నాయకుల డిమాండ్



**పెగడపల్లి, ఫిబ్రవరి 16 (ది క్రైమ్ న్యూస్):** పెగడపల్లి మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం రోజు సమావేశమై మాట్లాడుతూ... తమిళనాడులోని శివగంగ జిల్లాలో బుల్లెట్ బండి నడిపాడని దళిత వర్గానికి చెందిన అయ్యస్వామి అనే డిగ్రీ విద్యార్థిని అదే ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అయ్యస్వామిని రెండు చేతులు నరికివేసిన సంఘటనలో నిందితులు ముగ్గురిని కఠినంగా శిక్ష విధించి ఉరి తీయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు దీకొండ మహేందర్, శ్రీరాం అంజయ్య, డి.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెన పురుషోత్తం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలే అంజయ్య, బీసీ నాయకులు బొడ్డు రమేష్, తడగొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్ నియామకంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి హర్షం



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నూతన ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్ నియామకంపై మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని అందించేందుకు మీనాక్షి నటరాజన్ అనుభవంతో కూడిన నాయకత్వం ద్వారా రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతమై విజయపథంలో ముందుకు సాగుతుందటూ ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా కొత్త ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ కు పూర్తి సహకారం అందిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఒక ప్రకటనలో తెలిపారు పేర్కొన్నారు.

# పౌరునికి ఆధార్ నెంబర్ లాగా ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కేటాయించాలి

- ఏ.పి.ఏ.ఆర్ నెంబర్‌తో విద్యార్థుల సర్టిఫికెట్లకు భద్రత
- ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలి
- ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశంలో ప్రవృత్తి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో, ఒక విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ అంతే ముఖ్యమని, జిల్లాలో ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకౌంట్ రిజిస్ట్రీ (ఏ.పి.ఏ.ఆర్ ) నెంబర్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో భద్రపర్చడం జరుగుతుందని, విద్యార్థులకు సంబంధించిన సమగ్ర రికార్డులు ఇందులో అందుబాటులో ఉంటాయని అన్నారు.మన జిల్లాలో విద్యాశాఖ పరిధిలో చిన్న పిల్లల నుంచి ఇంటర్ వరకు ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని, జిల్లాలో ఇప్పటి వరకు 54% విద్యార్థులకు ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయడం జరిగిందని, మరో రెండు మూడు రోజులలో ఈ సంఖ్య 75% చేరెలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ కావడం వల్ల వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలలో మన సర్టిఫికెట్లు కోల్పోయినప్పుడు ఆన్లైన్ నుంచి మనం తీసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే చాంపియన్షిప్ కరాటే పోటీలలో హుజూరాబాద్ విద్యార్థులు ప్రతిభ

**హుజురాబాద్ ఫిబ్రవరి 16 (ది క్రైమ్ న్యూస్):** గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న పలువురు కరాటే విద్యార్థులు రాజన్న సిరిసిల్లలోని కృష్ణసాయి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన మార్షల్ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్షిప్ కరాటే పోటీలలో హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. 12. సంవత్సరాల కేటగిరిలో కటాస్ లో శ్రీ వెన్నెల గోల్డ్ మెడల్, 8 సంవత్సరాల విభాగంలో కటాస్ లో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్, 15 సంవత్సరాల విద్యార్థినీల విభాగంలో ఆరెంజ్ బెల్ట్ కేటగిరిలో కటాస్ లో జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జున్ను కావ్య గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విభాగంలో కటాస్ లో పి అనుశ్రీ సిల్వర్ మెడల్, 10 సంవత్సరాల విభాగంలో కేటగిరి. సహస్ర కటాస్ లో గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విద్యార్థుల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ రంగాపూర్ గ్రామానికి సిహెచ్ ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్, 11 సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించి ఈ ప్రాంతానికి 7 గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయి మార్షల్ కరాటే పోటీలలో పథకాలు సాధిం విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మ కైర్యంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తదని అన్నారు. విద్యార్థిని



విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నేస్తున్నటువంటి ఎస్కే జలీల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో స్పార్క్ మార్షల కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఒలంపిక్స్ లలో పథకాలు సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం మంచి పేరు తీసుకు వస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ఎండి ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బి యాదిగిరి నాయక్, ప్రముఖ వ్యాపారవేత్త మొహమ్మద్



సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ తౌఫిక్, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ బి రాజ్ కుమార్, డైరెక్టర్ టీ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు, గ్లోబల్ షోటోఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, సోషల్ మీడియా నాయకుడు తులసి లక్షణామూర్తి తదితరులు విద్యార్థులను అభినందించారు.

# యుద్ధాలలో సైన్యాన్ని ముందుండి నడిపిన సేనాని అహల్యాభాయి

- హిందూధర్మ పునరుత్తేజానికి కృషిచేసిన ధీరవనిత
- స్వదేశీ జాగరణమంచ్ మహిళా ప్రముఖ్ డాక్టర్ స్వప్న

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహిళా సాధికారతకు అహల్యాబాయి హెూల్కర్ నిలువెత్తు దర్పణం వంటివారని స్వదేశీ జాగరణమంచ్ తెలంగాణా ప్రాంత ప్రముఖ్ డాక్టర్ కళ్ళెం స్వప్న అన్నారు. రాణి అహల్యాబాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీసరస్వతి శిశుమందిరంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన స్వప్న మాట్లాడుతూ, అహల్యాబాయి మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశపు రాణిగా 1767లో మాల్వారాయ్ సింహాసనాన్ని అధిష్టించారని తెలిపారు. థగ్గులనే ప్రఖ్యాత దోపిడీదారులు, ఇతర దుండగుల నుంచి రాజ్య ప్రజలను రక్షించే ప్రయత్నాలను చేశారని గుర్తు చేశారు. ఎన్నో యుద్ధాలలో స్వయంగా తానే సైన్యానికి నాయకత్వం వహించి ముందుకు నడిపారని, యుద్ధ విద్యలలో స్త్రీలను ప్రోత్సహించి మహిళాసేనను ఏర్పరిచారని వివరించారు. వితంతువులకు భర్త ఆస్తి




సంక్రమించేలా, కాలువలు, చెరువులు త్రవ్వించి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ, సేవకు దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని స్వప్న కొనియాడారు. మధ్యభారత మాళ్వా ప్రాంతంలోనే కాక భారతదేశమంతటా శివాలయాలు నిర్మించి, మహమ్మదీయుల దాడులలో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిర్మించారని తెలిపారు. కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, సోమనాథ్, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, ఘృష్ణేశ్వర్ అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరించి, హిందూధర్మ పునరుత్తేజానికి కృషి అహల్యాబాయి కృషి చేసినట్లు పేర్కొన్నారు. దేశ సంస్కృతి పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం స్త్రీశక్తి పురస్కారాన్ని నెలకొల్పారని తెలిపారు. ఇండోర్లోని విమానాశ్రయానికి దేవి అహల్యాబాయి హెూల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారన్నారు. ప్రతీ స్త్రీ అహల్యాబాయిని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ విశిష్టతను భావితరాలకు అందించేలా పని చేయాలని స్వప్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణమంచ్ నాయకురాల్లు బల్ల స్వప్న, రాష్ట్ర సేవిక సమితి సహ కార్యవాహిక కామారపు మంజుల, పాక సంధ్య, జిల్లా సంయోజిక శ్రీదేవి, రజనీ, ఉపాధ్యాయురాళ్ళు, గృహిణులు, వివిధ రంగాలలో స్థిరపడిన మహిళలు పాల్గొన్నారు.

## రేగొండ మండల అధ్యక్షునిగా వేముల నరేందర్

- తెలంగాణ మాల పోరాట సమితి



**భూపాలపల్లి, ఫిబ్రవరి -16:(ది క్రైమ్ న్యూస్):** రేగొండ మండల అధ్యక్షులుగా కొడవటంచ గ్రామానికి చెందిన వేముల నరేందర్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల కుల అనుబంధ కులాల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పాటు పడతానన్నారు అంబేద్కర్ కలలుగన్న సమాజం కోసం పోరాడుతానని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతాన్నారు.

## ఉత్తమ విద్య, నైతిక మానవీయతనే నారాయణ గ్రూప్ సంస్థల లక్ష్యం

- నారాయణ గ్రూప్ జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలో - కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్యరావు ఆధ్వర్యంలో
- నిస్సహాయులకు నిత్యవసర సరుకులు అందజేత



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ కే.గోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖనిలో నారాయణ పాఠశాల ఏజీఎం చైతన్య రావు స్థానిక ప్రగతి ఆశ్రమంలో నిస్సహాయులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ వేడుకల్లో పలువురు పాల్గొని మాట్లాడుతూ సేవ సంకల్పం సమాజంలో మానవీయతను పెంపొందిస్తుందని అలాగే నైతిక విలువలతో బంగారు భవిష్యత్తు నిర్మాణంలో నారాయణ గ్రూప్ సంస్థలు విద్యార్థులకు హితోదికంగా ఉత్తమ సేవలను అందిస్తున్నాయని పలువురు అన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తెలంగాణా జనరల్ మేనేజర్ కె.గోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా నారాయణ స్కూల్స్ కరీంనగర్ జోన్ ఎజియం ఎ.చైతన్య రావు పుణ్య కార్యం స్థానిక ప్రగతి ఆశ్రమంలొ నిర్వహించారు. జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలో నిస్సాయులకు బియ్యం, పిల్లలకు పాకెట్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కార్యనిర్వాహకుడు దయానంద్ గాంధీ, నారాయణ స్కూల్ అకాడమిక్ డీన్ గర్రెపల్లి ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ గ్రూప్స్ అఫ్ స్కూల్స్ తెలంగాణ జిఎం గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** నారాయణ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ తెలంగాణ జిఎం కే.గోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా నారాయణ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ కరీంనగర్ జోన్ ఏజీఎం ఏ చైతన్య రావు ఆదివారం రోజు గోదావరిఖని విట్టల్ నగర్‌లో గల అమ్మ పరివార్ ఆశ్రమంలో పిల్లలకు వృద్ధులకు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా అమ్మపరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిరుపేదలకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆయా కూడలల్లో నివసించే నిరుపేద వృద్ధులకు, యాచకులకు, వికలాంగులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ జిఎం గోపాల్ రెడ్డి ఇలాంటి సంతోషకరమైన జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కవ్వంపల్లి, ప్రణవ్..




**జమ్మికుంట ఫిబ్రవరి 16 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 14వ వార్డులో గల జార?ండ్ రాష్ట్రం డుమ్మ జిల్లా కలెక్టర్ దొడ్డె ఆంజనేయులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు మనకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని సాధనంగా ఇంట్లోకి ఆహ్వానించారు. దొడ్డే పోచయ్య మెమోరియల్ ట్రస్ట్ లోగోను వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గెలుపోటములకు అలవాటు పడితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

## • ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో పొన్నం చంద్రయ్య గౌడ్ స్మారకార్థం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగిసిన సంధర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్‌సింగ్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం రవీందర్ సింగ్ మాట్లాడుతూ..... క్రికెట్ అంటే చాలా క్రేజీ ఉన్న ఆట అని ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆలోచన విధానం, శారీరక దృఢత్వాన్ని మెరుగు పరుచుకుంటూ ఏదైనా సాధించవచ్చని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో ఆడిన క్రీడాకారులు ప్రతిభతో జిల్లా స్థాయి, రంజిస్థాయి, జాతీయస్థాయిలో ఆడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రభుత్వాలు, క్రీడా క్లబ్బులు క్రీడలను ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులు దొరికే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం టోర్నమెంట్ లో 40జట్లు పాల్గొనగా విజేత జట్టుకు రూ.20 వేలన నగదు, ట్రోఫీ అందించారు. టోర్నీకి సహకరించిన నిర్వాహకులు గ్రామస్తులు క్రీడాకారులకు పొన్నం అనిల్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు గోవిందరావు, గుంజపడుగు హరిప్రసాద్, భారత్ కుమార్ శర్మ,, నార్ల అశోక్, గుంటి కిష్టయ్య, బీనపల్లి శ్రీనివాస్,గుర్రం జగదీష్, కొలిపాక కిరణ్, గుంటి వెంకటేష్, కామెర సంపత్, సూదగోని శ్రావణ్, పార్మంది సంపత్, సుదగొని సదయ్య, దరిపల్లి వేణుకుమార్, ఆర్గనైజర్లు పైడిపాల సంజయ్, గుంటీ రాజు, బోయినీ శ్రీకాంత్, ఆశోద సాగర్, కొలిపాక చింటు, బీనపల్లి అజయ్, అక్కపల్లి అనీల్,శ్యామ్ సుందర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కరీంనగర్ పోలీసులు...



**కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ ఒకటవ ఠాణా పరిధిలో మతిస్థిమితం లేక రోడ్డుపై తిరుగుతున్న ఓ వ్యక్తికి సపర్యలు చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు ఒకటవ పట్టణ పోలీసులు. ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో సిబ్బంది మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని దగ్గరకు తీశారు. అతన్ని శుభ్రం చేసి, స్నానం చేయించి భోజన వసతిని సమకూర్చారు. నూతన దుస్తులు అందించారు. అతని పేరు శ్రీనివాస్ వయస్సు 42 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అతని కుడి కాలుకు దెబ్బ తగిలి ఉండటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. మానసిక స్థితి సరిగా లేకుండా రోడ్డుపై తిరుగుతున్న వ్యక్తినకి సపర్యలు చేసిన ఎస్ఐ రాజన్న, సిబ్బందిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అజీమ్, కానిస్టేబుళ్లు కుమార్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యత్వము నిధుల సేకరణ సమావేశం



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఆదివారం రోజున రామగుండం నగర యాదవ సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని యాదవ సంఘం భవనములు యాదవ చారిటబుల్ ట్రస్ట్ పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు, నిధుల సేకరణ కార్యక్రమ సమావేశం నిర్వహించడం జరిగింది. నగర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మెండి లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, రాష్ట్ర నాయకులు గోపు ఐలయ్య యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ కొమురయ్య యాదవ్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మేకల నర్సయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులుగా, ట్రస్టీలుగా నమోదు చేసుకోవాలని, భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలకు అందించడమే కాకుండా వేరే ప్రజల ఎడల ఔనత్యాన్ని చూపిస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఉచిత వైద్య సౌకర్యాలను కూడా అందించే స్థాయికి ట్రస్ట్ వచ్చిందని కావున రామగుండం నగరంలో ఉన్నటువంటి యాదవులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం కావాలని పిలుపునిస్తూ, ప్రస్తుతం అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపునిచ్చి ఈరోజు ఇన్కమ్ టాక్స్ కడుతున్న వారికి ట్రస్ట్ విరాళం వచ్చినట్టు అయితే వారికి వారు కట్టే ట్యాక్స్ లో 50 శాతం రాయితీ ఉంటుందని, దీనిని టాక్సిన్ కట్టే యాదవులందరూ ఉపయోగించుకొని పేద ప్రజలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గుంపుల తిరుపతి యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, ఆర్కే యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, రాజ్ కుమార్ యాదవ్, అల్లి కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ పొందిన సందర్భంగా మేకల మల్లేశం యాదవ్, మారం తిరుపతి యాదవ్ లను సంఘ భవనంలో సన్మానించారు.

# ఆలయంలో నీటి వసతికి సహకారం అందించిన బూదారపు శ్రీనివాస్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొలంపల్లిలోని శివ అభయాంజనేయ స్వామి దేవాలయానికి నుస్తులాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుదారపు శ్రీనివాస్ 1500లీటర్ల వాటర్ ట్యాంక్,30,000వేల విలువ గల ప్లంబర్ మెటీరియల్ సామాగ్రిని దేవాలయానికి ఆదివారం అందజేశారు.భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి సహాయం చేసిన బుధారపు శీనివాస్ కు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, పొలంపల్లి మాజీ సర్పంచ్, బుడిగే కొండయ్య , మాజీ ఎంపిటీసీ బండారి రమేష్, గట్టుదుద్దేనపల్లి సొసైటీ చైర్మన్ అనభేరి రాధాకిషన్ రావు, సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చేన్నబోయిన రవి, మండల కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశిక్ పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు గుంటి మల్లేష్, కొండల్ రావు, కొత్త రాజిరెడ్డి, తజోద్దీన్, షఫీ ,ఆలయ కమిటీ చైర్మన్ గుంటి బీరయ్య, సభ్యులు గుంటి బక్కయ్య, పడాల సారయ్య, అబ్బోజు బ్రహ్మయ్య, కనకం మొండయ్య, చిప్పబత్తుల గణపతి గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ గుగులోత్ రవి



**ధర్మపురి, ఫిబ్రవరి 16, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ గుగులోత్ రవి సతీసమేతంగా ఆదివారం స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం అందించారు. తదుపరి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది. గుగులోత్ రవి గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీ నివాసా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల విజయ్, సముద్రాల వంశీకృష్ణ మరియు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# కేశవపట్నంలో ఆన్ లైన్ జూదానికి మరో యువకుడు బలి....!



**కేశవపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలంలో ఆన్ లైన్ జూదానికి గద్దపాక యువకుడు ఆత్మహత్య చేసుకుని బలైన ఘటన మరువక ముందే మండలంలో మరో యువకుడు ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ మృతిచెందిన మరో ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....మండలంలోని ఇప్పలపల్లికి చెందిన ఎడిగ మదు(33)అనే యువకుడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ గత కొంత కాలంగా ఆన్ లైన్ జూదాని అలవాటు పడి అప్పులు చేసి మరీ జూదమాడి డబ్బులు పోగొట్టుకున్నాడు.దాదాపు 10లక్షలవరకు అప్పులు కాగా చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై ఈనెల10న సాయంత్రం ఇంట్లో ఎవరులేని సమయంలో గడ్డి మందు తాగగా చుట్టుపక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో 108వాహనం ద్వారా కరీంనగర్ లోని మీనాక్షి ఆసుపత్రికి తరలించారు.కాగా మధు చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందినట్లు మృతుని భార్య గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

# మొగిలిపాలెం మల్లన్న జాతరలో పాల్గొన్న తుమ్మనపల్లి శ్రీనివాసరావు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంలో మల్లన్న జాతర మహోత్సవాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతరలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... రైతులు పాడి పంటలతో, పిల్లా పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చేన్నబోయిన రవి, మండల కాంగ్రెస్ నాయకులు బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త రాజిరెడ్డి, తాజుద్దీన్, మహ్మద్ ఆశిక్ పాషా, షఫీ, మొగిలిపాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన మట్టి మాఫియా


## - విలేకరిపై దాడి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి 16 :** మట్టి మాఫియా రెచ్చిపోయింది. అక్రమ మట్టి రవాణాను వెలుగులోకి తెచ్చిన విలేకరి పై దాడికి తెగబడింది. నానా దూర్భాషాలాడుతూ విలేకరిపై దాడికి దిగిన ఘటన ఆదివారం బేగంపేట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే అక్రమంగా చెరువు మట్టి తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న ది క్రైం న్యూస్ దినపత్రిక విలేఖరి పోలు.మధుకర్ బేగంపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లి ది వద్దకు చేరుకొని, మట్టిని తరలిస్తున్న వాహనాల సంబంధించిన సమాచారాన్ని సేకరించి, అధికారుల దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం చేయగా, విషయం తెలుసుకున్న మట్టి మాఫియా కు చెందిన బేతి.కనకయ్య, దాడికి దిగబడినట్లు తెలిసింది. ప్రభుత్వ సెలవు దినమైన ఆదివారం రోజునీ, మట్టి మాఫియా తనకు అనుకూలరోజుగా మలుచుకుని, యదేచ్చగా అక్రమ మట్టి తరలింపు జరుపుతున్నారనే నమ్మదగిన సమాచారంతో, వాస్తవలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ రవాణా అరికట్టాలని విధులు నిర్వహించిన విలేఖరి పై జరిగిన దాడితో, మట్టి మాఫియా ఏ స్థాయిలో తన పోకడను కొనసాగిస్తుందో అవగతం అవుతున్న, సంబంధిత అధికార యంత్రాంగం తన స్థాయిలో పని చేయకపోవడం వల్లే అక్రమ మట్టి రవాణా మాఫియా దాడులకు దిగే స్థాయిలో పాతుకపోయిందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా విలేకరిపై దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, ప్రతినిధులు, విద్యావంతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జీర్ణ ఆరోగ్యానికి పచ్చిమిర్చి..

## ప్రతి రోజూ తిన్నారంటే మీ ఒళ్లు ఉక్కుమాదిరి తయారవుద్దంతే!





పచ్చి మిర్చిలో విటమిన్ ఎ, సి, బి-1, బి-1, బి-3, బి-5, బి-6, బి-9, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఎన్నో ఉంటాయి. అలాగే, పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం నొప్పులను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. పచ్చి మిరపకాయలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు మన పూర్వీకులు. అవును.. నిజంగానే పచ్చి మిర్చి కడుపు సంబంధిత సమస్యలకు బలేగా పనిచేస్తుంది. చాలా మంది వర్షాకాలంలో ఎసిడిటీ, మలబద్ధకం వంటి అనేక సమస్యలతో బాధపడు తుంటారు. వారు పచ్చి మిరపకాయలను తీసుకోవచ్చు. పచ్చిమిర్చిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పేచు జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుతుంది. పచ్చిమిర్చిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇందులో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. అందువల్ల పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. వేసవిలో చాలా మంది హీట్ స్ట్రోక్‌తో బాధపడుతుంటారు. కాబట్టి పచ్చిమిర్చి తీసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ సమస్య నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. రోజువారీ ఆహారంలో పచ్చిమిర్చి చేర్చుకోవాలనుకునే వారు రోజుకు 3 నుంచి 4 పచ్చిమిర్చి తీసుకుంటే సరిపోతుంది. అతిగా తింటే గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి. పైల్స్‌తో బాధపడే వారు పచ్చి మిరపకాయలు వంటి మసాలా ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

# ఈ సమస్యలున్న వారు పొరబాటున కూడా కాలీఫ్లవర్ ముట్టుకోకూడదు.. ఎందుకంటే?



కాలీఫ్లవర్‌లో ఆరోగ్యానికి మేలు చేసే అనేక విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ ప్రతిరోజూ కాలీఫ్లవర్ తినడం కొంతమందికి కొన్ని రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఈ సమస్యతో బాధపడేవారు కాలీఫ్లవర్ తినకుండా దూరంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడుతుంటే క్యాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. క్యాలీఫ్లవర్‌లో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను పెంచుతాయి. అలాగే మీరు థైరాయిడ్ సమస్యలతో బాధపడుతుంటే కాలీఫ్లవర్ తినకండి. ఇది మీ సమస్యలను మరింత పెంచవచ్చు. కాలీఫ్లవర్ తినడం వల్ల థైరాయిడ్ గ్రంథి అయోడిన్‌ను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల సమస్యలు తలెత్తుతాయి. కాలీఫ్లవర్ ముఖ్యంగా 3, %4 హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు కాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. మీకు గాల్ బ్లాడర్, కిడ్నీలో రాళ్లు ఉన్నట్లయితే కాలీఫ్లవర్ తినకపోవడమే మంచిది. కాలీఫ్లవర్‌లో క్యాల్షియం ఉంటుంది. ఇది రాళ్ల సమస్యను పెంచుతుంది. అలాగే మీకు రక్తం గడ్డకట్టే సమస్యలు ఉంటే కాలీఫ్లవర్ తినవద్దు. కాలీఫ్లవర్‌లో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలోని రక్తాన్ని చిక్కగా చేస్తుంది. కాబట్టి ఇలాంటి వారు కాలీఫ్లవర్ అస్సలు తినకూడదు. గర్భధారణ సమయంలో కాలీఫ్లవర్ తినకూడదు. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి క్యాలీఫ్లవర్‌ను నివారించడం చాలా ముఖ్యం.



## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం - జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు



మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్‌డౌన్ ప్రారంభం

# స్పోర్ట్స్

## టోర్నమెంట్ కు ఆతిథ్యం ఇస్తున్న పాకిస్తాన్

గాయం కారణంగా పలు జట్ల కీలక ఆటగాళ్లు దూరం ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఇప్పుడు ఈ టోర్నమెంట్ ప్రారంభానికి సరిగ్గా 4 రోజులు మిగిలి ఉన్నాయి. హైబ్రిడ్ మోడల్ కింద పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న ఈ టోర్నమెంట్ ప్రయాణం ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. దీని కోసం అన్ని జట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. ఐసీసీ గడువు నాటికి అన్ని జట్లు తమ స్క్వాడ్‌లను సిద్ధం చేశాయి. ఈ సంవత్సరం ఛాంపియన్స్ ట్రోఫీలో చాలా మంది గొప్ప ఆటగాళ్ళు ఆడుతున్నారు. కానీ, కొంతమంది స్టార్ ఆటగాళ్ళు అనుకోకుండా తప్పుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో భాగం కావడం లేదు. వారిలో కొందరు గాయం కారణంగా దూరంగా ఉండగా, మరికొందరు వ్యక్తిగత కారణాల వల్ల తమ పేర్లను ఉపసంహరించుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో తొలిసారి ఆడబోతున్న అఫ్గానిస్తాన్ జట్టు కూడా భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ జట్టు యువ స్పిన్ బౌలర్, అల్లా గజన్‌ఫర్ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టులోకి ఎంపికయ్యాడు. కానీ, అతను ఇప్పుడు



బయటపడ్డాడు ప్రపంచ క్రికెట్‌లోని ప్రధాన టోర్నమెంట్లలో దక్షిణాఫ్రికా జట్టు తరచుగా అద్భుతమైన ప్రదర్శనను ఇస్తుంది. దక్షిణాఫ్రికాలో అతిపెద్ద ఎక్స్-ఫ్యాక్టర్ ఈ టోర్నమెంట్ మొదటి ఎడిషన్ విజేత అన్రిచ్ నార్జే నిష్క్రమించాడు. అతను గాయం కారణంగా దూరమయ్యాడు. ఇది ప్రోటీస్‌కు పెద్ద దెబ్బ. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన పాకిస్తాన్ ఈసారి ఆతిథ్యమిస్తోంది. కానీ, దక్షిణాఫ్రికా పర్యటనలో ఆతిథ్య జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాట్స్‌మన్ సామ్ అయూబ్ గాయం కారణంగా చాలా కాలం ఆటకు దూరంగా ఉన్నాడు. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకోవాలని చూస్తోంది. కానీ, ఈ జట్టు ఫామ్ ప్రస్తుతం తీవ్రంగా ప్రభావితమైంది. జట్టు పేలవమైన ప్రదర్శనతో పాటు, యువ ఆల్ రౌండర్ జాకబ్ బెథెల్‌ను జట్టులోకి తీసుకోకపోవడం పెద్ద దెబ్బగా మారింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఆస్ట్రేలియాకు ఈసారి టోర్నమెంట్ ఒక పీడకలగా మారవచ్చు. ఈ జట్టులోని కొంతమంది ఆటగాళ్ళు గాయం కారణంగా, మరికొందరు వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యారు. ఇందులో కెప్టెన్ పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ మార్ష్, కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా ఆడటం లేదు. వ్యక్తిగత కారణాల వల్ల మిచెల్ స్టార్క్ తన పేరును ఉపసంహరించుకోగా, మార్కస్ స్టోయినిస్ వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. భారత క్రికెట్ జట్టు లమైన పోటీదారుగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోకి అడుగుపెడుతోంది. కానీ, టీం ఇండియా అతిపెద్ద మ్యాచ్ విన్నర్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఔట్ అయ్యాడు. ఈ ఆటగాడి తొలగింపు టీం ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ.



## పంత్ ను యాక్సిడెంట్ నుంచి కాపాడి.. తాను సూసైడ్ .. ప్రేయసికి విషం ఇచ్చి..

టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ కు రోడ్డు ప్రమాదం జరిగింది గుర్తుంది కదా.. డిసెంబర్ 2022లో ఈ యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ఈ ప్రమాదం నుంచి పంత్ ను కాపాడిన యూపీ యువకుడు రజత్ కుమార్(25), తన స్నేహితుడు నిషు కుమార్ తో కలిసి పంత్ ను యాక్సిడెంట్ నుంచి రక్షించారు. అయితే ప్రస్తుతం రజత్ కుమార్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. తన ప్రియురాలు మన్నూ కష్యపతో కలిసి రజత్ విషం తాగి సూసైడ్ ప్రయత్నం చేశాడు. తమ పెళ్లికి ఇంట్లో వాళ్లు ఒప్పుకోలేదన్న బాధతో ఈ నెల 9న తన ప్రేయసి మన్నూ కష్యపతో కలిసి రజత్ విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఉత్తర్ ప్రదేశ్ లోని ముజఫర్ నగర్ లో ఈ ఘటన జరిగింది. తీవ్ర అస్వస్థతకు గురైన వాళ్లిద్దరినీ ఉత్తరాఖండ్ రూర్కీ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ కష్యప మృతిచెందగా.. రజత్ కుమార్ పరిస్థితి విషమంగా ఉంది. "స్నూ ఎల్లిపోయి- ఇంటెందుకురా ఆడటము" రజత్, మన్నులు వేరువేరు కులాలు కావడం వల్ల ఇరు కుటుంబ సభ్యులు వారి పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో వాళ్లు సూసైడ్ చేసుకున్నట్లు సమాచారం. మరోవైపు రజత్ కుమార్ తమ కుమార్తెను కిడ్నాప్ చేసి విషం ఇచ్చాడని.. ఆమె మృతికి రజత్ కారణమని మృతురాలి తల్లి ఆరోపించింది. 2022లో పంత్.. ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వస్తున్న క్రమంలో ఆయన ప్రయాణిస్తున్న కారు డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో మంటలు చెలరేగాయి. ఈ ఘోర ప్రమాదం నుంచి పంత్ ను రజత్ కాపాడి వార్తల్లో నిలిచాడు.

## ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘన..

### ముగ్గురు పాక్ ప్లేయర్లపై జరిమానా విధింపు

ముక్కోణపు వన్డే సిరీస్ లో ఓవర్ యాక్షన్ చేసినందుకు గాను ముగ్గురు పాకిస్తాన్ క్రికెటర్లపై ఐసీసీ కన్నెర్ర చేసింది. ఐసీసీ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకుగాను ముగ్గురు క్రికెటర్లు షాహిన్ షా అఫ్రిది, సౌద్ షకీల్, సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ కమ్రాన్ గులామ్ లపై కొరడా ఝుళిపించింది. ఆర్టికల్ 2.12 ను ఉల్లంఘించినందుకుగాను షాహిన్ పై 25 శాతం జరిమానా విధించింది. సౌతాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా ఆ జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు 28వ ఓవర్లో బ్యాటర్ మథ్యూ బ్రీట్జ్ ను అడ్డుకున్నందుకు గాను ఐసీసీ జరిమానా విధించింది. ఇక షకీల్, గులామ్ .. ఆర్టికల్ 2.5 ఉల్లంఘించినందుకుగాను వారి మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా రనౌట్ అయిన సందర్భంగా అనుచితంగా సంబరాలు చేసినందుకుగాను వీరిద్దరిపై కొరడా ఝుళిపించింది. అలాగే ఈ ముగ్గురికి ఒక డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. గత 24 నెలల్లో వీళ్లు ఒక్క డీ మెరిట్ పాయింట్ కూడా లేకపోవడంతో ప్రస్తుతానికి నిషేధం లాంటి ముప్పులేదు. మరోవైపు తమకు విధించిన శిక్షలను ఆటగాళ్లు అంగీకరించారని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో శిక్షపై అప్పీలు లాంటివేమీ లేదని వ్యాఖ్యానించింది. ఇక ఈ మ్యాచ్ లో పాక్ ప్లేయర్ల ఓవరాక్షన్ పై సోషల్ మీడియాలో క్రికెట్ ప్రేమికులు ట్రోల్ చేస్తున్నారు. ముఖ్యంగా సౌతాఫ్రికా బ్యాటర్ మథ్యూను మొరటుగా అడ్డుకున్న షాహిన్ వ్యవహార శైలిని తప్పుపడుతున్నారు. క్రీడా స్ఫూర్తిని మరిచి మరీ షాహిన్ ప్రవర్తించారని దుమ్మెత్తి పోస్తున్నారు. అలాగే బవుమా ఔటైన క్రమంలో పాక్ ఆటగాళ్లు షకీల్, గులామ్ చేసిన సంబరాలు కూడా శ్రుతి మించాయని చురకలు అంటించారు. ఏదేమైనా సౌతాఫ్రికాతో మ్యాచ్ లో పాక్ ఆటగాళ్ల ఓవర్ యాక్షన్ సరికాదని నెటిజన్లు సూచిస్తున్నారు.

## సెంచరీ కొట్టాడని నితీష్ రెడ్డికి రూ.25 లక్షలిచ్చారు

జ్యోతి యర్రాజీ. ఉత్తరాంధ్రకు చెందిన అథ్లెట్. చైనా హాంగ్జౌలో గత ఏడాది జరిగిన ఆసియా గేమ్స్‌లో మెరిసిన తెలుగు తేజం. మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో సత్తా చాటారు. ఈ విభాగంలో రజత పతకాన్ని ముద్దాడిన విశాఖపట్నం అమ్మాయి. రాష్ట్రానికి పతకాన్ని అందించారు. ఇప్పుడు మరోసారి మెరిశారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కోసం సిద్ధమవుతున్నారు జ్యోతి. దీనికోసం సన్నాహకాలు మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో ఉన్నారు. "సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో సిగరెట్ కంపు?" ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు సన్నాహకమౌతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక భద్రత లేకపోవడం ఆమె పరుగుకు ప్రధాన హర్డిల్గా మారింది. జ్యోతి యర్రాజి తండ్రి సూర్యనారాయణ స్థానికంగా సెక్యూరిటీ గార్డు. తల్లి పేరు కుమారి. ఆమె ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తోన్నారు. వైజాగ్ పోర్ట్ హైస్కూల్ క్యాంపస్‌లో చదువుకున్నారు జ్యోతి. అనంతరం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బీఏ హిస్టరీ చేశారు. తొలిసారిగా 2015లో ఏపీలో నిర్వహించిన అంతర్ జిల్లా అథ్లెట్ మీట్‌లో బంగారు పతకాన్ని సాధించారు. అనంతరం హైదరాబాద్ సాయ్ సెంటర్‌లో శిక్షణ పొందారు. హాంగ్జౌ ఆసియా గేమ్స్‌లో తలమానికంలా నిలిచారు. రైల్వేలో గౌరవ వేతనం: రైల్వేలో పని చేస్తోన్నప్పటికీ- అక్కడ ఆమెకు అందే గౌరవ వేతనం తక్కువే. ప్రతి నెలా వేతనంగా 27,000 రూపాయల మొత్తాన్ని అందుకుంటోన్నారు. ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం గానీ, ప్రోత్సాహం గానీ ఉండట్లేదు. ఓ మంచి ఉద్యోగమైనా ఇచ్చి ప్రోత్సహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయిందనే ఆవేదన.. జ్యోతి యర్రాజి మాటల్లో వ్యక్తమౌతోంది. " గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటి..?" 38వ ఉత్తరాఖండ్ జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకాన్ని గెలుచుకోవడం, దాని ద్వారా అయిదు లక్షల రూపాయల నగదు బహుమతిని అందుకోవడం అనేది జ్యోతి ప్రధాన లక్ష్యం. 60 మీటర్ల హర్డిల్స్ జాతీయ రికార్డును మెరుగుపరుచుకున్న అనంతరం తాజాగా ఆమె ఉత్తరాఖండ్ జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మైఖెల్ స్పోర్ట్స్ పోర్టల్‌తో మాట్లాడారు. అవుట్‌డోర్ సీజన్‌ను చాలా త్వరగా ప్రారంభిస్తున్నానని, ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమించాల్సిన వచ్చిందని అన్నారు. జాతీయ క్రీడల్లో స్వర్ణం గెలుచుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం అయిదు లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అన్నారు. ఈ నగదు పురస్కారం తన తల్లిదండ్రులకు కొంత వరకు అండగా నిలుస్తుందని చెప్పారు. భవిష్యత్తులో మరో రాష్ట్రం నుంచి: ఆర్థిక స్థిరత్వం గురించి ఆందోళన చెందుతున్నానని జ్యోతి యర్రాజి స్పష్టం చేశారు. తనలాంటి అథ్లెట్‌కు ఆర్థిక ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన విధానం లేదని వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఓ మంచి ఉద్యోగం ఇస్తుందని ఆశించానని, ఇప్పటివరకు అది సాధ్యపడలేదని చెప్పారు. విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే భవిష్యత్తులో మరో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలని ఆలోచిస్తోన్నానని జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రాష్ట్రాల్లో అత్యుత్తమ క్రీడాకారులకు ఎన్నో మంచి అవకాశాలు ఉన్నాయని, ఒలింపియన్, ఆసియా క్రీడల పతక విజేతకు మంచి ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు.




## ఆస్ట్రేలియాకు ఊహించని పరాజయం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు వన్డే ప్రపంచకప్ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు ఊహించని పరాజయం ఎదురైంది. శ్రీలంక పర్యటనలో రెండు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 174 పరుగుల భారీ తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో రెండు వన్డేల సిరీస్‌ను శ్రీలంక కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 281 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్(115 బంతుల్లో 11 ఫోర్లతో 101) సెంచరీతో చెలరేగగా.. చరిత్ అసలంక(66 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 78 నాటౌట్), నిషాన్ మధుశంక(70 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 24.2 ఓవర్లలో 107 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29), జోష్ ఇంగ్లిస్(27 బంతుల్లో 4 ఫోర్లతో 22) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ట్రావిస్ హెడ్(18), గ్లెన్ మ్యాక్స్‌వెల్(1) తీవ్రంగా నిరాశపరిచారు. శ్రీలంక బౌలర్లలో దునిత్ వెల్లలగే(4/35) నాలుగు వికెట్లు తీయగా.. వానిందు హసరంగా, అసిత ఫెర్నాండో మూడేసి వికెట్లు పడగొట్టారు. మరో ఐదు రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి తెరలేవనుండగా.. ఈ పరాజయం ఆసీస్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయనుంది. ఇప్పటికే కెప్టెన్ ప్యాట్ కమిన్స్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్, జోష్ హజిల్ వుడ్ ఈ టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. అనుభవం కలిగిన ఆటగాళ్లు లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతున్న ఆసీస్.. తాజాగా పసికూన శ్రీలంక చేతిలో ఓడటం చర్చనీయాంశమైంది. దిగ్గజ ప్లేయర్ సనత్ జయసూర్య శ్రీలంక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జట్టు సంచలన ప్రదర్శన చేస్తోంది. ఆయన పర్యవేక్షణలో భారత్‌పై వన్డే సిరీస్ గెలిచిన శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌పై టెస్ట్ సిరీస్‌లో సొంతం చేసుకుంది. వెస్టిండీస్‌పై టీ20, వన్డే సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌పై వన్డే సిరీస్ గెలిచింది. ఆ జట్టుతో టీ20 సిరీస్ సమం చేసుకున్న శ్రీలంక.. తాజాగా ఆసీస్‌ను చిత్తు చేసి తమను ఏ మాత్రం తక్కువ అంచనా వేయవద్దని ప్రత్యర్థులను హెచ్చరించింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రీలంక పాల్గొనడం లేదు. టాప్-8 టీమ్స్‌లో ఆ జట్టు లేకపోవడంతో ఈ టోర్నీకి అర్హత సాధించలేకపోయింది.


## ఆర్సీబీ కేప్టెన్‌గా రూ.11 కోట్ల ప్లేయర్: అమ్మో..కప్ కొట్టేద్దామనే

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. కొత్త కెప్టెన్‌గా పేరును కొద్దిసేపటి కిందటే ప్రకటించింది. డైనమిక్ మిడిలార్డర్ బ్యాటర్ రజత్ పటిదార్‌ను కెప్టెన్‌గా అపాయింట్ చేసింది. ఈ మేరకు బెంగళూరులోని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకుంది. గత సీజన్ వరకూ రాయల్ ఛాలెంజర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు ఫాఫ్ డుప్లెసిస్. ఈ సీజన్‌లో అతన్ని కంటిన్యూ చేయదలచుకోలేదు. ఈ సీజన్ వేలంపాట కోసం అతన్ని రిలీజ్ చేసింది కూడా. ఆ తరువాత కెప్టెన్సీ పగ్గాలు అనేవి ఎవరికీ దక్కలేదు. కొద్దిరోజుల పాటు విరాట్ కోహ్లీ పేరు వినిపించింది గానీ అది కూడా వాస్తవరూపాన్ని దాల్చలేకపోయింది. ఇప్పుడు తాజాగా ఈ ఐపీఎల్ 2025 సీజన్ కోసం రజత్ పటిదార్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో తానుప ప్రాతినిథ్యాన్ని వహించిన మధ్యప్రదేశ్ రంజీ జట్టును ఫైనల్స్ వరకూ తీసుకెళ్లగలిగాడు రజత్ పటిదార్. అదే ఇప్పుడతనికి వరమైంది. చక్కగా కలిసొచ్చింది. 2021లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు పటిదార్. అటు పేస్ బౌలింగ్, ఇటు స్పిన్‌నూ ఎదుర్కొనడంలో సమర్థుడు. ఆర్సీబీ తరఫున 27 మ్యాచ్‌లు ఆడాడు. 158.85 స్ట్రైక్ రేట్‌తో 799 పరుగులు చేశాడు. మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసుకున్న ప్లేయర్లల్లో పటిదార్ కూడా ఒకడు. విరాట్ కోహ్లీ, యష్ దయాల్ రిటైన్



అయ్యారు అప్పట్లో. అతని రిటైన్‌మెంట్ మొత్తం 11 కోట్ల రూపాయలు. పటిదార్ నియామకం రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు కొత్త దిశానిర్దేశం లాంటిదే. విరాట్ కోహ్లీ, డుప్లెసిస్ చాలా సంవత్సరాలుగా జట్టుకు నాయకత్వం వహిస్తూ వచ్చారు. కోహ్లీ మొదటిసారిగా 2011లో స్టాండ్‌బైగా ఆర్సీబీ పగ్గాలు అందుకున్నాడు. 2012లో ఫుల్ టైమ్ కెప్టెన్ అయ్యాడు. 2021 సీజన్ వరకు జట్టుకు నాయకత్వం వహించాడు. కోహ్లీ కెప్టెన్సీలోఆర్సీబీ 2015లో ప్లేఆఫ్స్ కు చేరుకుంది. ఆ మరుసటి ఏడాదిలో రన్నరప్‌గా నిలిచింది. 2020, 2021లో ప్లేఆఫ్ దశకు చేరుకుంది. కోహ్లీ తరువాత డుప్లెసిస్ జట్టు కెప్టెన్సీ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ సీజన్ నుంచి జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టే క్రమంలో కొత్త రక్తం ఎక్కించింది రాయల్ ఛాలెంజర్స్ మేనేజ్‌మెంట్.

# విశ్వజ



## రంగురంగుల ఆహారాలతో ఆరోగ్యం పదిలం..!

మనం తినే ఆహారంలో వివిధ రకాల పోషకాలు సమతుల్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలుగుతాం. అందుకే పోషకాహార నిపుణులు మనం తినే ఆహారంలో అన్ని రంగుల్లోని పండ్లు, కూరగాయలు ఉండాలంటున్నారు. ముఖ్యంగా రెయిన్‌బో(ఇంద్ర ధనుస్సు) డైట్ ఫాలో అవ్వాలని చెబుతున్నారు. ఏంటీది అనేకదా..!. ఏం లేదండీ ఇంద్రధనుస్సులోని ఏడు రంగుల్లో ఉండే కూరగాయాలు, పండ్లు తీసుకుంటే అన్ని రకాల పోషకాలు శరీరానికి అందడమే గాక చక్కటి ఆరోగ్యం కూడా మన సొంతం అవుతుందని చెబుతున్నారు. ఈ డైట్ వల్ల జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని అంటున్నారు. అలాంటి ఈ రెయిన్‌బో డైట్‌లో రంగుల వారీగా ఉండే కూరగాయాలు, పండ్లు వర్గీకరణ, వాటి ప్రయోజనాలు గురించి సవివరంగా తెలుసుకుందామా..! ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉంటాయని మనకు తెలుసు. అలాగే రెయిన్‌బో డైట్ అంటే ఎరుపు, పసుపు, ఊదా, ఆకుపచ్చ, నారింజ వంటి వివిధ రంగుల్లో పండ్లు, కూరగాయలను కలిగి ఉంటుంది. అందులోని ప్రతి రంగుతో కూడిన కూరగాయాలు, పండ్లు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో చూద్దామా..! రెడ్ ఫుడ్స్: ఇవి లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువల్ల ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే గాక కేన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ రంగు కూరగాయలు, పండ్లు ప్రోస్టేట్, మూత్ర నాళం, డీఎన్‌ఏ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. అందువల్ల ఎరుపు రంగులో ఉండే యాపిల్స్, చెర్రీస్, నారింజ, బెర్రీలు, పుచ్చకాయలు, ఎర్ర ద్రాక్ష, బీట్‌రూట్‌లు, టమోటాలు మొదలైనవి తప్పక తినమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ ఫుడ్స్: క్లోరోఫిల్ పుష్కలంగా ఉండటం వల్ల అవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి జీర్ణక్రియకు తోడ్పడతాయి. అలాగే శరీరానికి కావాల్సిన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ ఆహారాలు కంటి, ఊపిరితిత్తులు, కాలేయం, కణాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. త్వరగా గాయాలు నయం అవ్వడంలో, చిగుళ్ల ఆరోగ్యంలో సహాయపడతాయి. ఆకుపచ్చ రంగులో ఉండే అవోకాడో, ద్రాక్ష, కివి, బేరి, బ్రోకలీ, దోసకాయ, ఆస్పరాగస్, క్యాబేజీ, బీన్స్, మొదలైనవి తీసుకోవాలి. వైట్ ఫుడ్స్: దీనిలో అల్లిసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి ఎముకలకు మద్దతునిస్తాయి. అలాగే గుండె జబ్బులు, కేన్సర్‌తో పోరాడుతాయి. అందుకోసం అరటిపండ్లు, వెల్లుల్లి, కాలీఫ్లవర్, బంగాళదుంపలు, పుట్టగొడుగులు, ఖర్జూరం, అల్లం, ముల్లంగి మొదలైనవి తినండి. పసుపు ఆహారాలు: వీటిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఈ సిట్రస్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, చర్మ సంరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. అందుకోసం నిమ్మకాయలు, పైనాపిల్, అత్తి పండ్లను, మొక్కజొన్న, పసుపు మిరియాలు, పసుపు టమోటాలు, మామిడి, బంగారు కివి మొదలైనవి. ఈ ఆహారాలు కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు మంచివి పర్పుల్ ఫుడ్స్: వీటిలో ఆంథోసైనిన్‌లు అధికంగా ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కడుపులోని మంటను తగ్గించి గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ముఖ్యంగా గుండెకు, మెదడుకు, ఎముకలకు, ధమనులకు, జ్ఞానానికి మేలు చేస్తాయి. ఈ ఆహారాలు కేన్సర్‌తో పోరాడటమే గాకుండా ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి కూడా తోడ్పడతాయి. అందుకోసం ప్లం, ప్రూనే, బ్లాక్‌బెర్రీ, అత్తి పండ్లను, ఎండుద్రాక్ష, వంకాయ, ఊదా క్యాబేజీ, బ్లూబెర్రీస్, పర్పుల్ ద్రాక్ష మొదలైనవి. ఆరెంజ్ ఫుడ్స్: వీటిలో ఉండే బీటా-కెరోటిన్‌తో కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. నరాలు, కండరాల ఆరోగ్యానికి, రక్తపోటును అదుపులో ఉంచడానికి ఇవి చాలా అవసరం. దీని కోసం నారింజ, గుమ్మడికాయ, బొప్పాయి, పసుపు, చిలగడదుంపలు మొదలైనవి తీసుకోవాలి. ఎల్లప్పుడూ వివిధ రంగుల కూరగాయలు, పండ్లు తినాలని లక్ష్యంగా పెట్టుకోండి. ఈ ఆహారాలు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి, ఇవి మెదడు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి, అభిజ్ఞా పనితీరును పెంచుతాయి.

# 13 రోజుల్లో.. మూడుసార్లు ఆమె ఎవరెస్ట్‌ను జయించింది!



పదమూడు రోజుల్లో మూడుసార్లు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి ప్రపంచంలోనే మొదటి మహిళగా పూర్ణిమా శ్రేష్ఠ గుర్తింపు పొందింది. నేపాల్‌లో వృత్తి రీత్యా ఫొటో జర్నలిస్ట్ అయిన 33 ఏళ్ల పూర్ణిమ, సాటి మహిళలను ప్రోత్సహించడానికి సవాళ్లనే సోపానాలుగా చేసుకుంటున్నాను అంటోంది. 'ప్రపంచంలో ఒకే సీజన్‌లో ఎవరెస్ట్ శిఖరాన్ని మూడుసార్లు అధిరోహించిన మొదటి మహిళగా గుర్తింపు రావడం ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. పర్వతారోహణలో పాల్గొంటున్న మహిళలను ఇప్పటికీ వేళ్లమీద లెక్కించవచ్చు. వారికి ఆసక్తి ఉంటుంది. కానీ, భయంతో వెనకంజ వేస్తుంటారు. ఇప్పుడు చాలామంది యువతులు పర్వతారోహణ గురించి నన్ను కలుస్తుంటారు. వారిలో ప్రభావవంతమైన మార్పును తీసుకు రాగలుగుతున్నందుకు ఆనందంగా ఉంది. రాబోయే రెండేళ్లలో 14 మంది మహిళలను ఎవరెస్ట్ అధిరోహణకు తీసుకెళ్లగలనని నమ్మకం ఉంది. మూస పద్ధతికి స్వస్తి... ఎప్పుడూ ఒక విధమైన జీవనంలో మూసపద్ధతిలో కొనసాగడం నాకు ఇష్టం ఉండదు. అలాగని నేనేమీ సంపన్నుల ఇంట్లో పుట్టలేదు. మా అమ్మానాన్నలు నేపాల్‌లోని గోరా? ప్రాంతంలోని మారుమూల గ్రామంలో నివసిస్తున్న రైతులు. నా చిన్నప్పుడు ఇంట్లో ఎప్పుడూ నీటి కొరత ఉండేది. రాగిబిందెతో కిలోమీటర్ల దూరం నుంచి నీళ్లు మోసుకొచ్చేదాన్ని. ఆ కష్టం నాలో సవాళ్లకు మార్గం చూపింది. ఇప్పటివరకు ఎనిమిది శిఖరాలను అధిరోహించాను. నా సవాళ్ల సాధన కోసం నా స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యుల నుండి డబ్బు తీసుకున్నాను. గైడింగ్ కంపెనీ నుండి కొంత లోన్ తీసుకున్నాను. తిరిగి ఈ అప్పు తీర్చడానికి మౌంటనీయర్ గైడ్‌గా చేయాలనుకుంటున్నాను. రికార్డ్ సాధించి, పర్వతారోహణలో మహిళలు పాల్గొనడానికి ఉన్న అడ్డంకులను తొలగించాలన్నది నా లక్ష్యం. చాలామంది అడ్డు చెప్పారు. కానీ, 8,000 కిలోమీటర్ల రికార్డ్‌ను సాధించాను. 'ఒక సాధారణ అమ్మాయి రికార్డ్ బ్రేక్ చేసింది' అనే మాటలు విన్నప్పుడు, ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉన్నాను. అలసట కలిగినా.. ఈ వసంత కాలంలో ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు సులువుగానే అధిరోహించాను. తర్వాత మూడవసారి కొంచెం అలసటతో కిందటి నెల 25వ తేదీని అధిరోహణ ప్రారంభమైంది. నా గైడ్, నేను ఈ అధిరోహణకు బయల్దేరాం. అలసటతో నా అడుగులు భారంగా అనిపించాయి. శిఖరాగ్రానికి చేరుకోవడానికి మధ్యలోనే అలసటతో కొంతసేపు నిద్రలోకి జారుకున్నాను. నిద్రలేపడానికి గైడ్ నా ముఖంపైకి మంచుగడ్డలను విసరాల్సి వచ్చింది. వాతావరణం అనుకూలంగా ఉండటంతో త్వరగానే తేరుకున్నాను. ఒక్కో అడుగు వేయడంపై దృష్టి పెట్టి మధ్యాహ్నం ఒంటి గంటకు శిఖరాగ్రానికి చేరుకుని రికార్డ్ సృష్టించాను. దాదాపు ఒక గంటపాటు పై భాగంలోనే ఉన్నాం. నేను చాలా ఉద్వేగానికి లోనయ్యాను. కలల సాధనకు కృషి.. స్కూల్ చదువు పూర్తయ్యాక ఫొటో జర్నలిజం చేశాను. 2017లో ఎవరెస్ట్ మారథాన్ కవర్ చేసే ఫొటోగ్రఫీ అసైన్‌మెంట్ సమయంలో పర్వతారోహణ ప్రపంచానికి పరిచయం అయ్యాను. పర్వతాలను కలుసుకోవడానికి అంత సమయం పట్టిందే అని చాలా బాధపడ్డాను. శిఖరపు అంచున నిలబడి, అక్కడినుంచి ప్రపంచాన్ని చూడటంలోని కష్టాన్ని అర్థం చేసుకోవాలనుకున్నాను. చాలా మంది స్త్రీలు ఇంటిపని కోసం మాత్రమే పుట్టారని అనుకుంటారు. గ్రామాల్లో చాలామంది అమ్మాయిలు మధ్యలోనే చదువు మానేస్తుంటారు. పెళ్ళే జీవనసాఫల్యంగా ఉంటారు. ఆ తర్వాత వెంటనే మాతృత్వం. ఇంటిపనులతో జీవితం. ఇలా ఉండకూడదు నా జీవనం అనుకున్నాను. 2018లో నా పర్వతారోహణ ప్రక్రియను ప్రారంభించాను. 2022లో కాంచన్ జంగా, లోత్సే, మకాలును అధిరోహించాను. అదే నెలలో అతి తక్కువ రోజుల్లో మూడుసార్లు ఎవరెస్ట్‌ను అధిరోహించగలననే నమ్మకం కలిగింది. ఎవరెస్ట్ పైనుంచి కొత్తగా లేదా గొప్ప పనిచేస్తే ప్రజలు ముఖ్యంగా మహిళల్లో మార్పు వస్తుంది అనుకున్నాను. వాళ్లు కూడా తమ పట్ల శ్రద్ధ వహిస్తారని నా నమ్మకం. ప్రజలలో మహిళల పట్ల ఉన్న అభిప్రాయాన్ని మార్చడమే నా ఉద్దేశ్యం. తమ సామర్థ్యాలను విశ్వసించ లేనివారు కలలను సాకారం చేసుకోలేరు.. మనం ఏం సాధించాలని అనుకుంటున్నామో దానిని మనలోనే అన్వేషించాలి. అప్పుడు మనలోని అంకితభావం, ధైర్యంతో ముందడుగు వేస్తే ఆ ఆశయమే అత్యున్నత శిఖరాలను చేర్చుతుంది" అని వివరించే పూర్ణిమ మాటలు యువతకు స్ఫూర్తిని కలిగిస్తాయి.

# లెమన్‌గ్రాస్ టీతో ఎన్ని లాభాలో తెలుసా..!



మనం ఎన్నో రకాల టీల గురించి విన్నాం. వాటిలో కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ టీ వంటి పలు పానీయాలు గురించి కూడా విన్నారు. అలాంటి కోవకు చెందిన నిమ్మగడ్డి టీ గురించి విన్నారా. దీని వల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. జీర్ణక్రియ దగ్గర నుంచి బరువు తగ్గడం, రోగ నిరోధక శక్తి వరకు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించగలదు ఈ టీ. అలాంటి ఈ లెమన్‌గ్రాస్ టీని ఎలా తయారు చేస్తారు? దీని వల్ల కలిగే లాభలేంటో సవివరంగా తెలుసుకుందామా..! లెమన్ గ్రాస్ టీ తయారీ విధానం..కావాల్సినవి:నీళ్లు: నాలుగు కప్పులు, నిమ్మగడ్డి: మూడు కాడలు (పచ్చివి), తేనె: మూడు చెంచాలు (బెల్లం కూడా వేసుకోవచ్చు) తయారీ: ముందుగా గిన్నెలో నీళ్లు పోసి స్టౌ మీద ఉంచి బాగా మరిగించుకోవాలి. అందులో నిమ్మగడ్డి వేసి మరో పది నిమిషాలు మరిగించి, ఆవిరి బయటికి రాకుండా మూతపెట్టేయాలి. కప్పులో తేనె వేసుకొని, తేనీటిని అందులోకి వడకట్టుకోవాలి. చక్కటి పరిమళంతో పసందైన నిమ్మగడ్డి టీ రెడీ!. మధుమేగ్రస్తులు బెల్లం ఉపయోగించొచ్చు లేదా వేయకుండా తీసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు..దీనిలో ఉండే సిట్రల్ జెరేనియల్ గుండె జబ్బులు, స్ట్రోక్‌లు వంటివి రాకుండా కాపాడుతుంది. యాంటీ కేన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంది. లెమన్ గ్రాస్‌లో ఉండే ఔషధ గుణాలు కేన్సర్‌తో పోరాడటంలో సహాయపడతాయి. సెల్ డెత్‌కు కారణమయ్యే వాటిని నివారించేలా రోగ నిరోధక శక్తిని పెంచి కేన్సర్‌తో పోరాడగలిగే శక్తిని ఇస్తుంది. గ్యాస్ట్రిక్ అల్సర్లకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉంటుంది. రక్తపోటుని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేగాదు ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల నిమ్మరసం మూత్ర ఉత్పత్తిని పెంచి రక్తపోటును తగ్గిస్తుంది.కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుందిబరువు తగ్గడంలో సహాయపడుతుంది, జీవక్రియను నియంత్రిస్తుంది. శరీరం నుంచి అదనపు వ్యర్థాలను తొలగించి జీవక్రియను వేగవంతం చేస్తుంది. రుతుక్రమంలో ఎదురయ్యే అధిక రక్తస్రావం వంటి అసౌకర్యాలను తగ్గిస్తుంది. ఇది ఎంత సురక్షితమైనదైనప్పటికీ అతిగా తాగితే దుష్ప్రభావాలను ఎదుర్కొనక తప్పదు. అవేంటంటే..తల తిరగడం, ఆకలి పెరగటం, నోరు పొడిబారడం, తరుచుగా మూత్రవిసర్జన, అలసట, దద్దుర్లు, దురద, శ్వాస ఆడకపోవడం, వేగవంతమైన హృదయ స్పందన వంటి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ గర్భవతిగా ఉన్నట్లయితే, వాళ్లలో తక్కువ హృదయ స్పందన రేటు లేదా తక్కువ పొటాషియం స్థాయిని కలిగి ఉంటే ఎట్టిపరిస్థితుల్లో లెమన్‌గ్రాస్ టీని తాగకూడదు.

## రాజసాన్ని ఒలకబోస్తున్న క్రిస్టల్.. మార్బుల్ టీ పాట్ సెట్లు

నూరిన పచ్చడి తీసి పెట్టాలన్నా, పులుసు కాచిపెట్టాలన్నా ఒకప్పుడు రాతిచిప్ప ఉండేది. గల్లుప్పు ఇల్లూ అదే. ఈ తరం మరిచిపోయిన ఆ రాతి వస్తువు తరహాలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్లు వస్తున్నాయిప్పుడు. రకరకాల రాళ్లతో చేసిన ఇవి రంగుల్లో, ఆకర్షణీయంగా కనిపించడమే కాదు%ౌ% ఘనంగా రాజసాన్నీ ఒలకబోస్తున్నాయి. వీటిలో టీ తాగడం మనసుకు ఉత్సాహాన్నే కాదు, సాంత్వననీ ఇస్తుందని నమ్మేవాళ్లూ ఉన్నారు. ఆ సంగతులేంటో మనమూ చూద్దాం. కొత్తతరం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటుంది. అయితే నేల విడిచి సాము చేయకుండా, పాత కొత్తల మేళవింపుగా ముందుకు వెళ్లడం అన్నది ఇంటీరియర్ నుంచి ఇంట్లో వస్తువుల దాకా అన్నింటా ట్రెండుగా మారింది. ఆ కోవలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్‌లని చెప్పుకోవచ్చు. సహజ రాళ్లతో తయారైన ఇవి మామూలు పింగాణీ కప్పులతో పోలిస్తే చూసేందుకు భిన్నంగా, అందంగా కనిపిస్తాయి. నేలలో దొరికే విభిన్న రంగుల రాళ్లూ, ఉపరత్నాలతో ఈ టీ పాట్‌లు, కప్పు సాసర్ సెట్‌లను తయారు చేస్తున్నారు. తెలుపు, లేత గులాబీ మొదలు నారింజ, నీలంలాంటి నిండైన రంగుల దాకా ఉంటున్నాయిందులో. రాయి అంతా గీతలు ఉన్నట్టు కనిపించి, వివిధ వర్ణాల్లో దొరికే ఒక రకం సహజ రాయి ఆనిక్స్ కూడా ఈ కోవలో ఉంది. అంతేకాదు, క్వార్ట్జ్ క్రిస్టల్లతోనూ, గ్రీన్ మార్బుల్‌తోనూ కూడా ఈ టీ సెట్లను తయారు చేస్తున్నారు.

# బీ గుడ్.. దూ గుడ్!

మనదేశంలో ఏడాదికి 9,400 టన్నుల ప్లాస్టిక్ వేస్ట్ కాలువలు, నదుల్లోకి చేరుతోంది. ఇందులో ఎక్కువ భాగం ప్యాకింగ్‌కు ఉపయోగించినదే ఉంటోంది. ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నాం. ఓ చిన్న హెయిర్ ఆయిల్ బాటిల్‌ని ప్యాక్ చేయడానికి దానికంటే నాలుగురెట్లు బరువున్న ప్యాకింగ్ మెటీరియల్‌ని ఉపయోగిస్తారు. అందులో కాగితంతో చేసిన అట్టపెట్టె ఉంటుంది. బాటిల్ పగలకుండా ప్లాస్టిక్ బబుల్ రేపర్ ఉంటుంది. కాగితం ఇట్టే మట్టిలో కలిసిపోతుంది. దాంతో ఇబ్బంది ఉండదు. మరి ప్లాస్టిక్ బబుల్ ర్యాపర్ ఎన్నేళ్లకు మట్టిలో కలుస్తుంది. 'వస్తువులు రవాణాలో పగలకుండా ఉండాలంటే బబుల్ ర్యాపర్ ప్లాస్లిక్‌తోనే చేయాలా? కొబ్బరిపీచుతో బబుల్ ర్యాప్ చేసాను చూడండి' అంటూ కుషన్‌ను పోలిన కాయిర్ పౌచ్‌ను చూపించింది ఖుష్బూ గాంధీ. అలాగే కాయిర్ బోర్డ్‌లో ఒక పొరలోకి గాలిని చొప్పించి బుడగలు తెప్పించింది. ముంబయిలో పుట్టి పెరిగిన ఖుష్బూ గాంధీ నిఫ్ట్‌లో మెటీరియల్ డెవలప్‌మెంట్ కోర్సు చేసింది.'గో దూ గుడ్' స్టార్టప్ ద్వారా ఎకో ఫ్రెండ్లీ ప్యాకింగ్ మెటీరియల్‌ని తయారు చేస్తోంది. ప్లాస్టిక్‌కి వ్యతిరేకంగా తనదైన శైలిలో ఉద్యమిస్తోన్న ఖుష్బూ... 'ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి' అని మైకులో గొంతుచించుకుంటే సరిపోదు, ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయం చూపిస్తే ఆటోమేటిగ్గా ప్లాస్టిక్‌ని దూరం పెట్టేస్తారు' అంటోంది. ఇంకా...'నా ప్రయోగాలు నాకు లాభాలను తెచ్చిపెడతాయో లేదో తెలియదు, కానీ సస్టెయినబుల్ లైఫ్ స్టయిల్ వైపు సమాజాన్ని నడిపించడంలో మాత్రం విజయవంతం అవుతాను' అంటోంది ఖుష్బూ గాంధీ. ఎకో ఫ్రెండ్లీ సిరా! "ప్లాస్టిక్ బబుల్ ర్యాపరే కాదు, పేపర్ మీద ప్రింటింగ్ కోసం ఉపయోగించే ఇంక్ కూడా అంత త్వరగా నేలలో ఇంకదు. పైగా మట్టిని కలుషితం చేస్తుంది. సీ వీడ్ (సముద్ర నాచు), నాచురల్ కలర్ పిగ్మెంట్స్‌తో ఇంకు తయారు చేశాం. ఒకసారి ఉపయోగించి పారేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్‌కు బదులు వ్యవసాయ వ్యర్థాలతో ప్లేట్లు తయారు చేస్తున్నాం. ఇక్కడ మరో విషయం చెప్పాలి. ఒకసారి వాడిపారేసే పేపర్ ప్లేట్‌లు, గ్లాసులకు ల్యామినేషన్‌తో కోటింగ్ వేస్తుంటారు. నేను దానికి కూడా ప్రత్యామ్నాయం కనుక్కున్నాను. ఎకో ఫ్రెండ్లీ కోటింగ్ చేస్తున్నాం. 'గో దూ గుడ్' ద్వారా మేము పది టన్నుల ప్లాస్టిక్ వాడకాన్ని నివారించగలిగాం. అలాగే ఎకో ఫ్రెండ్లీ ఇంక్‌తో ఒకటిన్నర లక్షల ఉత్పత్తులు అక్షరాలద్దుకున్నాయి. ఏడు టన్నుల బయో డీగ్రేడబుల్ బబుల్ ర్యాపర్‌లను వాడుకలోకి తెచ్చాం. ఈ ప్రయత్నంలో ఐదు టన్నుల వ్యవసాయ వ్యర్థాలు వినియోగంలోకి వచ్చాయి. లధాక్‌లో ప్లాస్టిక్ వేస్ట్! నేను ఈ రంగలోకి అడుగు పెట్టడానికి కారణం పదేళ్ల కిందటి లధాక్ పర్యటన. మారుమూల ప్రదేశాలు ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయి ఉన్నాయి. షాంపూ సాషే నుంచి లేస్ ర్యాపర్ వరకు అవీ ఇవీ అనే తేడా లేకుండా ప్రతి పదార్థమూ ప్లాస్టిక్‌లోనే ప్యాక్ అవుతోందని నాకు తెలిసిందప్పుడే. ఆ చెత్త కాలువల్లోకి చేరకుండా అంతటినీ ఒకచోట పోగు చేసి తగలబెడు తున్నారు. వాళ్లకు చేతనైన పరిష్కారం అది. ఇంతకంటే పెద్ద పరిష్కారమార్గాన్ని కనుక్కోవా లని అప్పుడు అనిపించింది. ఆ తర్వాత నేను మెటీరియల్ డెవలప్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం స్పెయిన్‌కెళ్లాను. బయోడీగ్రేడబుల్ వస్తువులతో ప్లాస్టిక్‌కి సమాధానం చెప్పవచ్చనే ధైర్యం వచ్చింది. పీజీ పూర్తయి తిరిగి ఇండియాకి రాగానే మా తమ్ముడు, మా వారితో కలిసి పూణేలో నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'గో దూ గుడ్'కు శ్రీకారం చుట్టాను. ఇది విజయవంతంగా నడుస్తోంది" అని వివరించిందామె. ఖుష్బూ పేరుకు తగినట్లు పరిమళభరితంగా తన విజయ ప్రస్థానాన్ని రాసుకుంటోంది. మరి... మనం మన చరిత్రను ఏ సిరాతో రాసుకుందాం... మట్టిని కలుషితం చేసే ఇంకుతోనా లేక మట్టిలో కలిసిపోయే ఇంకుతోనా. మనమే నిర్ణయించుకోవాలి.



# స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

## పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి : స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశు ధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టాణాభివృద్ధి శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రస్ పై ర్యాంకులు ఇచ్చారు.మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా :మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127 పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వ స్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# భర్తది ఏ కులమైతే భార్యది అదే కులం అవుతుంది

### రాహుల్ గాంధీ కుటుంబానిది మహా సంగ్రామం నుంచి వచ్చిన చరిత్ర

### కేంద్రమంత్రి బండి సంజయ్ అవగాహన పెంచుకొని మాట్లాడాలి

### సోనియా గాంధీ ఏ మతం అని అడగడం విడ్డూరంగా ఉంది

### రాహుల్ గాంధీ ఎప్పుడూ కులం గురించి మాట్లాడలేదు

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్: రాహుల్ గాంధీ కుటుంబానిది మహా సంగ్రామం నుంచి వచ్చిన చరిత్ర అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం గురించి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని ఆయనకు అవగాహన ఉండి మాట్లాడారో లేకుండా మాట్లాడారో తెలియడం లేదని జగ్గారెడ్డి విమర్శించారు. జగ్గారెడ్డి ఆదివారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు అని, వాళ్లు హిందువులని, బ్రాహ్మణులు హిందువులు కారా..? నీకేమైనా అనుమానం ఉందా..? అని బండి సంజయ్‌ను జగ్గారెడ్డి ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ కులం గురించి మాట్లాడలేదని, సోనియా గాంధీ ఏ మతం అని అడగడం విడ్డూరంగా ఉందని సంజయ్‌పై జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రెడ్డి అని తన భార్య గౌడ్ అని ఇప్పుడు మా ఆవిడని రెడ్డి అనే పిలుస్తారని ఆయన తెలిపారు. సోనియా గాంధీ భర్త రాజీవ్ గాంధీ బ్రాహ్మణుడని, కాబట్టి సోనియా గాంధీ బ్రాహ్మణ కుటుంబమే అవుతుందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భర్తది ఏ కులం అయితే అదే కులం భార్యకు వర్తిస్తుందని, ఇలాంటి విషయాలపై సంజయ్ అవగాహన పెంచుకోవాలని జగ్గారెడ్డి చురకలు అంటించారు.
గాంధీల కుటుంబం కులమతాలకు అతీతంగా ఉంది ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్ ఖాన్ గాండీ అని, స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఆయన పేరు ఫిరోజ్ గాండీ నుంచి గాంధీగా ప్రజలు మార్చారని ఆయన తెలిపారు. మహాత్మాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ జంధ్యం వేసుకునే వాళ్లని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పెళ్లి చేసుకుంటే ఆయన కూడా జంధ్యం వేసుకుంటారని, మేనకా గాంధీ సిక్కు అని సంజయ్ గాంధీని చేసుకున్నాక మేనకా గాంధీగా మార్చుకున్నారని ఆయన తెలిపారు. ఇందిరా గాంధీ భర్త ఫిరోజ్ స్వాతంత్ర ఉద్యమ కారుడని, స్వాతంత్రం కోసం జైలుకు వెళ్లాడని ఆయన తెలిపారు. ఫిరోజ్ హిందూ మతంలోకి మారి ఇందిరా గాంధీని పెళ్లి చేసుకున్నారన్నారు. వాజ్‌పేయి తరవాత ప్రధాని కావాల్సింది అద్వానీ అని, కానీ, ఆయన్ను మోడీ పక్కన పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాలను పక్కనబెట్టి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించడం ఆయన తగదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గాంధీల కుటుంబం కులమతాలకు అతీతంగా ఉందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆయన కుటుంబం ఎప్పుడూ రాజకీయంగా కులాన్ని వాడుకోలేదన్నారు. దేశంలో హిందూ సంప్రదాయం ప్రకారం భర్తది ఏ కులమైతే భార్యది అదే కులం అవుతుందని ఆయన వెల్లడించారు. హిందూ ధర్మంపై రాజకీయం చేసి ఓట్లు అడిగే బండి సంజయ్‌కు ఇది కూడా తెలియకపోతే ఎలా అని జగ్గారెడ్డి నిలదీశారు.



# తునికాకు సేకరణకు వెంటనే ప్రూనింగ్ పనులను చేపట్టాలి

## ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన సమాఖ్య డిమాండ్

హైదరాబాద్ : తునికాకు టెండర్లు పూర్తిచేసి తక్షణమే తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ గిరిజన సమాఖ్య డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన, గిరిజనేతర పేదలకు తునికాకు సేకరణ రెండవ ప్రధాన పంటగా ఉంటుందని సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ అన్నారు. అలాంటి తునికాకు టెండర్ల ప్రక్రియ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా టెండర్లను పిలిచి పూర్తయిన వెంటనే తునికాకు ప్రూనింగ్ పనులు. ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పేదలకు ఉపాధి కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులను ప్రతి సంవత్సరం జనవరి నెల ఆఖరి నాటికి టెండర్ల ప్రక్రియను అటవీ శాఖ పూర్తి చేసేదని, ఈ సంవత్సరం చాలా జాప్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టెండర్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే సీజన్ మించిపోతుందని, ఆదివాసి గిరిజనులు ఆందోళన చెందుతున్నారని అంజయ నాయక్ తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రక్రియ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 14 జిల్లాల్లో తునికాకు సేకరణను ప్రతి సంవత్సరం అటవీశాఖ చేపడుతుందని, అందులో ఏజెన్సీ జిల్లాల్లో తునికాకు సేకరణ కీలకమని ఆయనన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల. మంది గిరిజన, గిరిజనేతర ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవనం సాగిస్తూ లబ్ధి పొందుతున్నారన్నారు. లోడింగ్, అన్‌లోడింగ్ ఉల్టా పల్టా జట్కా పనులతో పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తోందన్నారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తైన వెంటనే ఫిబ్రవరిలో ప్రూనింగ్ పనులు చేస్తారని, ఫలితంగా నాణ్యత ఎక్కువ దిగుబడి వస్తుందని, కాని ఈపని సకాలంలో జరగలేదన్నారు. అటవీ శాఖ స్పందించడంలో జాప్యం జరిగిందని, ఈ సీజన్ ద్వారా వచ్చే ఆదాయంలో గిరిజనులు అనేక ఆర్థిక కార్యకలాపాలను. తమ పిల్లల కోసం వారి కుటుంబ పోషణ కోసం. శుభకార్యాలను నిర్ణయించుకుంటారని తెలిపారు.

# వివరాలు సేకరించడం...రెక్కీతో చోరీ చేయడం

## ఎలక్ట్రానిక్ పరికరాల ఘరానా దొంగల పట్టివేత

విజయవాడ : వాళ్లంతా చూడ్డానికి చిన్న చిన్న పనులు చేసుకునే రోజువారీ కూలీలే అయినా..దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్‌లు ఉన్నాయో వివరాలు సేకరిస్తారు. ముందుగా రెక్కీ నిర్వహించి.. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకు పక్కా ప్లాన్‌తో దోపిడీ చేస్తారు. తాజాగా విజయవాడ నగరంలో సంచలనం రేపిన రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ పోలీసులు ఏర్పాటు చేసిన సురక్ష పథకం నిందితులను పట్టించింది. వారి నుంచి రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన డీప్ చంద్ ప్రజాపతి కార్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. అతని స్నేహితులైన సునీల్ కుమార్, జయప్రకాష్‌లు విజయవాడలోని వేర్ హౌసింగ్‌లో ఐఫోన్లు చోరీ చేద్దామని చర్చించారు. ఈనెల 5న చోరీ చేసేందుకు విజయవాడకు చేరుకున్నారు. మొత్తం ఆరుగురు కలిసి దోపిడీ చేసేందుకు స్కెచ్ వేశారు. ముందుగా రెక్కీ నిర్వహించారు. మొదట గోడౌన్ రేకులు కట్ చేశారు. ఆ తర్వాత పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సీసీ కెమెరా వైరును కట్ చేశారు. దర్జాగా రూ.2.5కోట్ల విలువ చేసే సరుకును దోచేశారు. వేర్ హౌస్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుల కారును గుర్తించి.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కారు బిహార్‌లో ఉన్నట్లు గుర్తించి.. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. బిహార్ పోలీసుల సాయంతో నిందితులను అరెస్ట్ చేశారు. రెండు గంటలు ఆలస్యమైతే నిందితులు సెల్ ఫోన్లను నేపాల్‌లో విక్రయించే వారని సీపీ రాజశేఖర బాబు

# రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

అమరావతి : నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# మతఛాందసానికి బలైన సహజ మేధావి

అభూత కల్పనలకు అలవాటుపడ్డ జనం వాస్తవాల్ని వాస్తవాలుగా స్వీకరించరు. సహజత్వాన్ని సహజత్వంగా అంగీకరించరు. అందులో కూడా వారికేవో అనుమానాలు, భయాలు తలెత్తుతూ ఉంటాయి. మంత్రాలేస్తారనో, చేతబడి చేస్తారనో కొందరిని కొట్టి చంపడం అప్పుడప్పుడు చూస్తుంటాం. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసి కూడా మంత్ర కళలున్నాయంటే జనం భయపడుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ఇది ఇప్పటి పరిస్థితే కాదు, వందల యేళ్ల నుండి ఈ ధోరణి సమాజంలో ఉంది. ఉదాహరణకు ఖగోళ సిద్ధాంత కర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన గియార్డనో బ్రూనో (1548 1600) విషయం చూద్దాం. ఆయన బుద్ధికుశలతని, మేధాశక్తిని మతఛాందసవాదులు భరించలేకపోయారు. ఆయనలో సైతాను ప్రవేశించిందని రక్తం చిమ్మకుండా సజీవంగా నిప్పంటించి కాల్చారు. బ్రూనో తండ్రి జియోవన్ని బ్రూనో ఒక సైనికుడు. ఆయన తన కొడుకును విద్యా భ్యాసంకోసం నాప్లస్‌కు పంపాడు. అక్కడ ఆగస్టియన్ మొనస్ట్రీ (సన్యాసుల ఆశ్రమం)లో ఉంటూ బ్రూనో ప్రైవేటుగా విద్యనభ్యసించేవాడు. అక్కడికి దగ్గరలో ఉన్న స్టేడియంలో అప్పుడప్పుడు సాగే ఉపన్యాస కార్యక్రమాలకు వెళుతుండేవాడు. మొనస్ట్రీలో ఈయనకు గియార్డనో క్రిస్‌పో అనే ట్యూటర్ మెటాఫిజిక్స్ బోధిస్తుండేవాడు. ఆ ట్యూటర్ ప్రభావంలో బ్రూనో ఎంతగా పడిపోయాడంటే, తన పేరులోని 'ఫిలిప్పో'ను వదిలేసి 'గియార్డనో' పేరు తగిలించుకున్నాడు. అక్కడ పదిహేడో యేట మొనస్ట్రీలో డొమినికన్ ఆర్డర్‌లో ప్రవేశించాడు. అంటే ప్రభు విశ్వాసకుల్లో ఒకడిగా గుర్తింపు వచ్చిందన్నమాట! శిక్షణ పూర్తి చేసుకుని 1572 నాటికి అంటే తన ఇరవై నాలుగవ యేట మత బోధకుడి (ప్రీస్ట్)గా అయ్యాడు. అప్పటికే అతని అమోఘమైన జ్ఞాపకశక్తి, గణితం మీద పట్టు అందరూ గుర్తించసాగారు. ఓసారి రోమ్ నగరానికి వెళ్లి ఏదో పోస్ పయస్, అలాగే కార్డినల్ రిబిబాల ముందు తన ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించి వచ్చాడు. "ఆన్ ద ఆర్క్ ఆఫ్ నోహ్" అనే తన సూత్రీకరణల్ని మత పెద్దలు అంగీకరించారని చెప్పుకున్నాడు. 1576 1592 మధ్య కాలంలో పుస్తకాలు రాస్తూ, కొంత కాలం ఉపన్యాసకుడిగా పని చేస్తూ, దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించాడు. బ్రూనో ఖగోళ సిద్ధాంత కర్త మాత్రమే కాక, కవి, తత్వవేత్త కూడా కాబట్టి అనేకానేక, విభిన్నమైన రచనలు చేశాడు. వెన్నిస్‌లో ఉన్నప్పుడు 'కాలపు చిహ్నాలు' ప్రచురించాడు. యూనివర్శిటీ ఆఫ్ జెనీవాలో కొంత కాలం, ఫ్రాన్స్‌లోని పారిస్‌లో కొంత కాలం గడిపాడు. ఫ్రాన్స్ లయాన్‌లో ఉన్నప్పుడు డాక్టరేట్ తీసుకున్నాడు. ఆయన ఉపన్యాసాలకు ఆకర్షితులైన విద్యార్థులు ఆయనే తమకు అధ్యాపకుడిగా కావాలన్నారు. పారిస్‌లో ఓ ముప్పయి ఉపన్యాసాలిచ్చాడు. వాటి వల్ల గొప్ప కీర్తి గడించాడు. ఆయన ఉపన్యాసాలన్నీ క్రైస్తవానికి వ్యతిరేకంగా ఉండడం వల్ల, ఆయన వృత్తి రీత్యా మత బోధకుడన్న విషయం మరుగునపడింది. బ్రూనో పేరు ప్రఖ్యాతుల గూర్చి తెలుసుకున్న రాజు మూడవ హెన్రీ ఒకసారి బ్రూనోను పిలిపించుకుని "నీ తెలివితేటలు సహజమైనవా లేక ఏవైనా మంత్రకళల వల్ల అబ్బినవా?" అని ప్రశ్నించాడు. అందుకు బ్రూనో "తనకు మంత్ర కళలేవీ తెలియవని, తనది సహజమైన మేధస్సేనని" విన్నవించుకున్నాడు. అంతేకాదు, "ఆలోచన ఛాయలు" (1582) పేరుతో పుస్తకం రాసి ఆయనకు అంకితమిచ్చాడు. రాజు మూడవ హెన్రీ సంతోషించి వెంటనే ఉపన్యాసకుడిగా నియమించి, మంచి జీతం ఏర్పాటు చేశాడు. వైజ్ఞానికుడు, తత్వవేత్త, కవి అయిన బ్రూనో ఉపన్యాసకుడిగానే కాదు, రచయితగా కూడా ప్రసిద్ధుడయ్యాడు. ఆ కాలంలోనే 'జ్ఞాపక కళ' (1582), 'వృత్త గీతం' (1582) వంటి సాహిత్య గ్రంథాలు ప్రకటించాడు. ముఖ్యంగా అవి అనుభవాలకు, జ్ఞాపకాలకు సంబంధించినవి. అదే సంవత్సరం ప్రకటించిన 'దివిటీ ధారుడు' హాస్యరస ప్రధానమైన తాత్విక గ్రంథం. ఆ మరుసటి సంవత్సరం రాజు మూడవ హెన్రీ సిఫారసుతో బ్రూనో ఇంగ్లాండు చేరాడు. అక్కడ కవులు ఫిలిఫ్ సిడ్నీ, జాన్. డి వంటి వారి స్నేహం లభించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఉపన్యసించే అవకాశమూ లభించింది. అక్కడ ఒక సంవత్సర కాలంలోనే నాలుగు పుస్తకాలు ప్రచురించ గలిగాడు. అంటే ఆయన మేధో సంపద, రచనా కౌశలంఎంత గొప్పదో బేరీజు వేసుకోవచ్చు. "ఇటాలిన్ డైలాగ్స్" "కారణం: సూత్రీకరణల ఐక్యత" "అనంత విశ్వం: ప్రపంచాలు" వంటివన్నీ వెంట వెంట ప్రచురించాడు. అయితే "ద ఏష్ వెన్స్ డే సప్పర్ (%ఱఎజు ూూఎ ఔజుణచీజుూణ్‌ూ ూఖ్రూజు=%) మాత్రం చాలా వివాదాస్పదమైంది. విషయం కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం వల్ల కొందరు మిత్రులే నొచ్చుకుని ఆయనకు దూరమయ్యారు. క్యాథలిక్ కుట్రదారుల కుట్రల్ని క్వీన్ ఎలిజబెత్ సెక్రటరీకి 'హెన్రీ షాగెట్' అనే మారుపేరుతో చేరవేస్తుండేవాడు. అక్టోబర్ 1585 లో లండన్‌లోని ఫ్రెంచ్ రాయబారి కార్యాలయంపై కొందరు దాడి చేశారు. అందులోనే ఉన్న బ్రూనో, ఇక అక్కడ ఉండడం క్షేమకరం కాదని, ఉద్రిక్తమైన రాజకీయ పరిణామాల వల్ల పారిస్‌కు వెళ్లిపోయాడు. తర్వాత జర్మనీకి చేరుకున్నాడు. జర్మనీలో అనుకున్నంతగా మంచి బోధనావకాశాలు రాలేదు గాని, విట్టెన్‌బర్గ్‌లో చిన్న అవకాశం లభించింది. అక్కడ రెండేళ్లు అరిస్టాటిల్ కృషి గురించి బోధించాడు. ప్రాగ్‌లోనూ, ఫ్రాంక్ ఫర్ట్‌లోనూ గడిపాడు. ఆ కాలంలో లాటిన్ పుస్తకాలు వెలువరించాడు. అయితే బ్రూనో నేరుగా లాటిన్‌లో రాయలేదు. ఆయన చెపుతుండగా బిసిలర్ అనే అతను లాటిన్‌లోకి అనువదిస్తూ రాసేవాడు. అలా బ్రూనో ఏ దేశంలోనూ ఉండిపోతే బావుండేది. తిరిగి మళ్లీ ఇటలీకి వెళ్లడం పెద్ద పొరపాటు అయిపోయింది. మతం మత్తులో జోగుతున్న అక్కడ వారికి బ్రూనో అభిప్రాయాలు నచ్చేవి కావు. పాడువాలో కొన్ని నెలల బోధన తర్వాత, వెన్నిస్‌లో హౌస్ ట్యూటర్‌గా చేరాడు. అక్కడ దాని నిర్వాహకుడు బ్రూనో దైవ వ్యతిరేకి అని గ్రహించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దైవదూషణ కారణం కింది వారు 22 మే 1592న బ్రూనోను అరెస్టు చేసి, రోమ్‌కు పంపారు. అప్పటి నుండి రోమ్‌లో మత న్యాయస్థాన అధికారుల ఆగడాలు ప్రారంభమయ్యాయి. సహజమైన మేధాశక్తి మంత్ర కళల వల్ల వచ్చిందని అనుమానపడడం.. ఆయన చెప్పే వైజ్ఞానిక అంశాల గూర్చి ఆలోచించకుండా, ఆయనలో సైతాను ప్రవేశించిందని ఆ సైతానే క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ వుందని.. భావించడం ఎంతో విచారించవల్సిన విషయం! ఆ విధంగా ఆయనను సజీవంగా దహనం చేయడం మత కిరాతకుల దారుణ చర్య! వైజ్ఞానిక మేధస్సు ముందు మతం తలదించుకోవాల్సిన పరిస్థితి. వందల యేళ్లు గడిచినా ఇప్పటికీ మతాలు అదే మూర?త్వంతో వ్యవహరిస్తున్నాయి. పునరుద్ధరణ ప్రసక్తే లేదు. బ్రూనో వ్యక్తిత్వ ప్రభావం, ఆయన వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం కవులు, రచయితలు, కళాకారులపై విపరీతంగా పడింది. ఆయన సమకాలికులు, ఆయన తర్వాతి తరం వారూ ఆయన త్యాగాన్ని, గొప్పదనాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చారు. బ్రూనో సజీవ దహనాన్ని నిరసిస్తూ 'స్విన్ బర్న్, క్రిస్‌లా మిలోజ్, మాక్ హ్యాగ్ మొదలైన కవులంతా గాఢమైన కవిత్వం రాసి ప్రపంచ పాఠకులకు అందించారు. జేమ్స్ జాయ్, బెర్తెల్డ్ బ్రెహ్టబీ ఎస్.జె. పారిస్‌బీ మెర్రిస్ వెస్ట్ మొదలైన వారి రచనల్లో బ్రూనో స్ఫూర్తి కనిపిస్తుంది. "కాస్ మోస్, ఎ స్పేస్ టైం ఒడిస్సీ" (2014) అనే టెలివిజన్ సీరియల్‌లో బ్రూనో పాత్ర చిత్రితమై ఉంది. అలాగే సినిమాలు కూడా వచ్చాయి. బ్రూనో ప్రతిపాదించిన ఖగోళ సిద్ధాంతాలు వృథా కాలేదు. ఆయన ఏ సత్యస్థాపన కోసం త్యాగం చేశాడో, ఆ త్యాగాన్ని ప్రపంచ మానవాళి తమ గుండెల్లో భద్రపరుచుకుంది. బ్రూనో మరణం తర్వాత 270 సంవత్సరాలకు ఇటలీలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. క్రైస్తవ మతాధికారుల పెత్తనం చాలా వరకు అంతరించింది. కొత్త ఇటలీ రాజ్యం ఏర్పడింది. బ్రూనో ఎక్కడ సజీవంగా దహనం చేయబడ్డాడో అక్కడే కాంపో డి ఫియోరి కూడలిలో 1889 లో రోమ్ మున్సిపాలిటీ బ్రూనో నిలువెత్తు విగ్రహం ప్రతిష్టాపించింది. ఆ తర్వాత మళ్లీ 119 సంవత్సరాలకు అంటే 2008 లో బెర్లిన్‌లోని పాట్స్ డామర్ ప్లాట్స్ స్టేషన్‌లో తలకిందులుగా కాలిపోయిన బ్రూనో విగ్రహం ప్రతిష్ఠించారు. తరువాత తరం ఖగోళ శాస్త్రవేత్తలు కూడా ఆయనను గౌరవించుకున్నారు. అంతరిక్షంలో చంద్రునికి ఇరవై రెండు కి.మీ దూరంలో ఉన్న ఒక ఖగోళ పదార్థాన్ని (ఇంపాక్ట్ క్రాటర్) కి 'గియార్డనో బ్రూనో' గా నామకరణం చేశారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఒక రేడియో ప్రసార కేంద్రానికి ఆయన జ్ఞాపకార్థం కాల్ సిగ్నల్‌కు 2జిబి అనే పేరు పెట్టుకున్నారు. జి.బి అనేవి బ్రూనో పేరుకు సంక్షిప్తం. 1995లో బ్రూనో స్మారక అవార్డు స్థాపించబడింది. 2004 లో ఆయన పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటయింది. ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్టు, ఒక క్రైస్తవ సన్యాసే క్రైస్తవం మీద ధ్వజమెత్తాడు. మతమౌఢ్యం తనను సజీవంగా అగ్నికి అర్పించబోతోందని తెలిసి కూడా బ్రూనో దాసోహమనలేదు. రాజీపడ లేదు. నిర్భయంగా ఎదుర్కొని అమరుడయ్యాడు.



# చందమామ కథకు ప్రాణం పోసిన యక్షిణి

పురాణాల్లో మాత్రమే కనిపించే 'యక్షిణి' పాత్రను వెబ్‌సీరిస్‌గా రూపొందించారు. మాయ (వేదిక) ఒక యక్షిణి. శాపం కారణంగా భూమిపై ఉండాల్సి వస్తుంది. తమో రజో గుణంతో వందమంది పురుషులను అనుభవించి, వారిని హతమార్చిన తర్వాతే ఆమెకు శాపవిమోచనం కలుగుతుంది. 99 మందిని అలాగే హత్య చేస్తుంది. అయితే, 100వ వ్యక్తి మాత్రం నిష్ట కలిగిన బ్రహ్మచారి అయి ఉండాలన్నది షరతు. అలాంటి వ్యక్తి కోసం వెతుకుతున్న తరుణంలో కృష్ణ (రాహుల్ విజయ్) పరిచయం అవుతాడు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేస్తూ ఉంటాడు. మరోవైపు క్షుద్ర, తాంత్రిక విద్యలతో యక్షిణిని వశం చేసుకోవాలని ఎదురు చూస్తుంటాడు మహాకాల్ (అజయ్). మరి యక్షిణితో పరిచయం అయిన తర్వాత కృష్ణ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ఈ క్రమంలో అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? మహాకాల్ ఎందుకు యక్షిణిని వశం చేసుకోవాలని చూస్తున్నాడు? ఇవన్నీ తెలియాలంటే సిరీస్ చూడాల్సిందే! పురాణాల్లో పాత్రల ఇతివృత్తంగా సినిమాలను తెరకెక్కించడం తెలుగు తెరకు కొత్తేమీ కాదు. మారిన పరిస్థితులకు వాటిని అన్వయించుకుంటూ రూపొందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారనేందుకు 'బింబిసార'లాంటి అనేక ఉదాహరణలు ఉన్నాయి. అయితే, కథ చెప్పే విషయంలో ఎంత కన్విన్సింగ్‌గా చెప్పామన్న దానిని బట్టే విజయం ఆధారపడి ఉంటుంది. 'యక్షిణి' అనే చందమామ కథను ఆసక్తికరంగా తీర్చిదిద్దడంలో దర్శకుడు తేజ మర్ని మంచి ప్రయత్నం చేశారు. బ్రహ్మచర్యం నిష్టగా పాటించే వ్యక్తిని అనుభవించి చంపడం ద్వారా తన శాపాన్ని విమోచన చేసుకోవాలనుకునే యక్షిణి మాయ.. భూమ్మీద ఉన్న యక్షిణిని ఎలాగైనా వశం చేసుకోవాలనుకునే మహాకాల్.. తన కలల రాకుమారితో జీవితాన్ని గడపాలనుకునే సగటు కుర్రాడు కృష్ణ.. ఇలా మూడు పాత్రలను కనెక్ట్ చేస్తూ సిరీస్‌ను నడిపాడు. ప్రతీ ఎపిసోడ్ ముందు అలకాపురి దాని చరిత్ర, యక్షిణులు ఎవరు వారి గతం ఏంటి? నాగలోకానికి, యక్షలోకానికి మధ్య ఉన్న వైరం. యక్షిణి భూమ్మీదకు రావడానికి గల నేపథ్యాన్ని వివరిస్తూ సిరీస్‌ను తీర్చిదిద్దారు. యక్షిణి పాత్ర, ఆమె శాపాన్ని పరిచయం చేస్తూ సన్నివేశాలను మొదలుపెట్టిన దర్శకుడు నేరుగా మూడు ప్లాట్‌లను సమాంతరంగా చూపిస్తూ వెళ్లాడు. యక్షిణి అందం చూసి ఆమెతో ప్రేమలో పడిన కృష్ణ చావకుండా ఎలా బయటపడతాడా? అన్న ఉత్కంఠతో సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానం బాగుంది. యక్షిణిని వశం చేసుకోవడానికి మహాకాల్ వేసే ప్లాన్‌లను కూడా ఆసక్తికరంగా చూపించారు. మూడో ఎపిసోడ్‌లో జ్వాలాముఖి( మంచు లక్ష్మి) పాత్రతో ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు దర్శకుడు. థ్రిల్లింగ్‌గా సాగే సిరీస్‌లో మధ్యలో కృష్ణ కుటుంబం చేసే హంగామా సాగదీత వ్యవహారంలా అనిపిస్తుంది. ఒక సీరియస్ మోడ్‌లో సాగుతున్న సిరీస్ స్పీడ్ బ్రేకర్ వేసినట్లు అనిపిస్తుంది. ఒక్కో ఎపిసోడ్ సాగుతున్న కొద్దీ పాత్రలు వాటి నేపథ్యాలు మరింత బలంగా చూపించాల్సింది పోయి, సన్నివేశాలు, పాత్రలు పలుచబడిపోయాయి. కథ ముందుకు సాగుతున్న కొద్దీ పాత్రల మధ్య సంఘర్షణ తగ్గిపోతూ వచ్చింది. ముఖ్యంగా చివరి రెండు ఎపిసోడ్స్‌లో అనవసరంగా కామెడీని ఇరికించారు. ప్రధాన పాత్రలకు ఎమోషన్స్ జొప్పించి ప్రేక్షకులకు కనెక్ట్ చేయాలని చూసినా అవి కూడా అంతగా రక్తి కట్టలేదు. చివరి ఎపిసోడ్ 'విరూపాక్ష', 'అంజి' సినిమాలు గుర్తుకు వస్తాయి. దర్శకుడు తేజ మర్ని చందమామ కథను ఎంచుకుని, నేటి తరానికి అనుగుణంగా తీర్చిదిద్దిన విధానం కొంత వరకూ బాగుంది.



# నటిగా మంచి పేరు తెచ్చుకున్న శ్రియారెడ్డి

ఇప్పుడు అటు ఓటిటి లోనూ, ఇటు వెండితెరపైనే వినిపిస్తున్న పేరు శ్రియ రెడ్డి. తెలుగు, తమిళం, మలయాళం సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి శ్రియ రెడ్డి. ప్రభాస్ నటించిన 'సలార్' సినిమాలో విలన్ గా నటించి అందరినీ మెప్పించిన నటి శ్రియ ఇప్పుడు అటు వెబ్ సిరీస్ లతో, ఇటు సినిమాలతో చాలా బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు. ఆమధ్య అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన 'సుజల్: ది ఓ÷–టర్గ÷క్స్' అనే వెబ్ సిరీస్ లో పోలీసాఫీసర్ గా నటించి మంచి ప్రసంశలు పొందిన నటి. ఆ వెబ్ సిరీస్ లో ఒక ప్రధాన పాత్ర అయిన పోలీసు ఆఫీసరు రెజినా థామస్‌గా నటించి మెప్పించింది. ఫ్యాక్టరీ కాలిపోవడంతో మొదలైన ఆ వెబ్ సిరీస్ లోతుకు వెళ్లేకొద్దీ ఎన్నో సంచలన విషయాలు వెలుగులోకి వస్తుంటాయి. ప్రేక్షకులు ఊహించినట్టే ఉంటుంది అనుకున్న సమయానికి, ఊహకందని విధంగా ట్విస్టులు వస్తూ ఉంటాయి, సస్పెన్సు కొనసాగుతూ ఉంటుంది. మొదటి ఎపిసోడ్ నుండి చివరి వరకూ ఆ ఆసక్తికరమైన అంశం అలా కొనసాగుతూనే ఉంటుంది. అన్ని ఎపిసోడ్స్ లో కూడా శ్రియ తనదైన నటనతో మెప్పించి, ఆ పాత్రలో లీనమైపోయింది. ఒక పక్క పోలీసాఫీసరుగా తన బాధ్యతలు నెరవేరుస్తూనే, అందులోవుండే సాధకబాధకాలు, అలాగే ఇంకో పక్క ఒక టీనేజర్ అబ్బాయికి తల్లిగా శ్రియ చేసిన నటన అబ్బురపరిచింది. చివరి వరకు అలానే కంటిన్యూ చేసి ఆ వెబ్ సిరీస్ విజయంలో శ్రియ ముఖ్య భూమిక పోషించింది. ఈమధ్యనే విడుదలైన ఇంకో వెబ్ సిరీస్ 'తలైమై సేయలగం'. ఇది పొలిటికల్ థ్రిల్లర్ గా వచ్చింది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజి' లో కూడా శ్రియ ఒక ముఖ్యపాత్ర పోషిస్తోంది. 'సలార్' పార్టు 2 లో శ్రియ పాత్ర ఇంకా బాగుంటుంది అని కూడా అంటున్నారు. ఆమెని ప్రధాన విలన్ గా చూపించవచ్చు అని కూడా ఒక టాక్ నడుస్తోంది. ఈ సినిమాతో పాటు ఇంకో తమిళ సినిమా కూడా చేస్తున్న శ్రియ తనకి నచ్చిన పాత్రలు చేస్తూ అందరినీ మెప్పిస్తోంది.



# ఓటీటీలోకి బాలకృష్ణ 'డాకు మహారాజ్'..

అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహించగా.. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటించారు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం ఫిబ్రవరి 21 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. అనగనగా ఒక రాజు.. చెడ్డవాళ్లందరూ డాకు అనేవాళ్లు.. కానీ మాకు మాత్రం మహారాజ్ అంటూ నెట్‌ఫ్లిక్స్ రాసుకోచ్చింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విద్యావేత్త, ఓ పెద్ద స్కూల్‌కి అధినేత అయిన కృష్ణమూర్తి(సచిన్ ఖేడ్కర్)కి ఓ కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు(రవి కిషన్) లీజుకు తీసుకుంటాడు. అయితే.. అక్కడ తోటను పండించకుండా వన్యప్రాణులను చంపి వాటి శరీరాలతో వ్యాపారం చేస్తుంటాడు. ఈ విషయం తెలిసిన కృష్ణమూర్తి పోలీసులను ఆశ్రయిస్తాడు. త్రిమూర్తులుపై కేసు పెడతాడు. దాంతో కృష్ణమూర్తిపై పగబట్టిన త్రిమూర్తులు.. కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెడతాడు. కృష్ణమూర్తి ఇంట్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి(మకరంద్ దేశ్‌పాండే) ఆ విషయాన్ని పసిగట్టి వెంటనే.. చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ 'డాకు మహారాజ్'(బాలకృష్ణ)కు కబురు పంపుతాడు. నానాజీ పేరుతో డాకు మహారాజ్ ఆ ఇంట్లో డ్రైవర్‌గా చేరతాడు. అసలు ఈ 'డాకు మహారాజ్' ఎవరు? వైష్ణవి పాపకు డాకు మహారాజ్‌కు ఉన్న సంబంధం ఏంటి? ఈ కథతో బల్వంత్ ఠాకూర్(బాబీ డియోల్), నందిని(శ్రద్ధా శ్రీనాథ్)కి సంబంధ ఏంటి? అసలు ఆ ఇంట్లోకి నానాజీగా డాకు మహారాజ్ రావాల్సిన అవసరం ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.







# అగ్ర నటులను డైరెక్ట్ చేయడం సాహసమే

### కల్కి చిత్రీకరణపై నాగ్ అశ్విన్

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. అగ్ర నటీనటులతో కలిసి పనిచేయడంపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'ఈ చిత్రంలో ఎంతో మంది స్టార్స్ నటించారు. వాళ్లను డైరెక్ట్ చేయడం సామాన్యమైన విషయం కాదు. నేను డైరెక్షన్‌లోకి వచ్చి తక్కువ కాలమే అవుతుంది. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ వంటి వారు నాలుగు దశాబ్దాలకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. గొప్ప నటులు. వారికి సీన్స్ వివరించడం సిల్లీగా అనిపించింది. ఈ సినిమా కోసం తొలి సన్నివేశాన్ని అమితాబ్‌తో తీశాను. ఆయనకు ఇందులో మంచి యాక్షన్ సీన్స్ ఉన్నాయి. అమితాబ్, కమల్ హాసన్ ఎంత ఎత్తుకు ఎదిగినా నేర్చుకుంటూనే ఉంటారు. అది వాళ్ల గొప్పతనం. ప్రభాస్ , దీపికాలకు ఉన్న స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఫ్యాన్స్ వాళ్ల నుంచి ఏం కోరుకుంటున్నారో అలానే చూపించాను' 'ఈ చిత్రాన్ని 12 ఏళ్ల పిల్లలు కూడా ఇష్టపడేలా తీశాను. ఇందులోని యాక్షన్ సన్నివేశాలను పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో ఎలాంటి వెహికల్స్ వాడాలి అనే విషయంపై ఎన్నో రోజులు ఆలోచించాను. వంటివి నిజంగా జరుగుతున్నవే' అని చెప్పారు. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉందా అని ప్రశ్నించగా.. దీనికి సమాధానం చెప్పకుండా మరో ప్రశ్న అడగాలని నవ్వుతూ కోరారు నాగ్ అశ్విన్.




# విఘ్నేస్‌తో గొడవ.. స్పందించిన సేతుపతి

తాజాగా 'మహారాజ'తో మరో హిట్‌ను అందు కున్నారు హీరో విజయ్ సేతుపతి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో జరిగిన గొడవ పై స్పందించారు. ఆయన్ని అర్థం చేసుకోవడానికి సమయం పట్టిందన్నారు. ఏ నటుడికైనా దర్శకులతో విభేదాలు సాధారణమన్నారు. 'నానుమ్ రౌడీ థాన్' (తెలుగులో 'నేను రౌడీ') తొలిరోజు షూటింగ్ తర్వాత విఘ్నేశ్‌కు ఫోన్ చేసి గొడవ పడ్డాను. 'నువ్వు నాకు నటన నేర్పుతున్నావా.. నేను చేసేది నీకు అర్థం కావడం లేదు' అని గట్టిగా అరిచాను. నాలుగు రోజుల తర్వాత నయనతార మా ఇద్దరితో మాట్లాడి నచ్చచెప్పింది. విక్కీ ఆ స్క్రిప్ట్ చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. అందుకే వెంటనే అంగీకరించాను. షూటింగ్ ప్రారంభమయ్యాక ఆయన్ని అర్థం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. ఇప్పుడు మంచి స్నేహితులమయ్యాం. ఆ సినిమాలో నా పాత్ర తెలుసుకోవడానికి నాలుగు రోజులు పట్టింది. అందులో కొన్ని సన్నివేశాల్లో చేసేటప్పుడు అభద్రతాభావానికి లోనయ్యాను. విఘ్నేశ్ ప్రతిభ ఉన్న దర్శకుడు ఎవరూ టచ్ చేయని కథలను గొప్పగా తీయగలరు. ఆయనపై నమ్మకం ఉంచితే అద్భుతాలు సృష్టిస్తాడు' అని ప్రశంసించారు. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటించిన మహారాజపై ఇండస్ట్రీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా నటి కీర్తి సురేశ్ ఈ చిత్రంపై పోస్ట్ పెట్టారు. తమిళ ఇండస్ట్రీలో మహారాజ ఓ అద్భుతమన్నారు. విజయ్ సేతుపతి 50వ సినిమా ట్రేడ్ మార్క్‌గా నిలిచిపోతుందని.. స్క్రీన్‌ప్లే బాగుందన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com